ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
వరంగల్ రూరల్
16
సోమవారం 28, ఆగస్టు 2017



బొగత.. బహుబాగు

వివరాలు: 2లో






సీటు పై ఫైటు

- సిట్టింగ్‌లకే అవకాశం కేసీఆర్ ప్రకటన
- గ్రాఫ్‌ను పెంచుకునేందుకు ఎమ్మెల్యేల యత్నాలు..
- అధినేత నిర్ణయంతో ఆశావహుల్లో ఆందోళన
- పక్క పార్టీల వైపు నేతల చూపులు..
- సర్వేలతో ఎమ్మెల్యేల్లో హుషారు

వివరాలు: 2లో

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో సిట్టింగ్ ఎమ్మెల్యేలకే సీటు గ్యారెంటీ అంటూ సీఎం కేసీఆర్ చేసిన ప్రకటన ఆశావహుల్లో నైరాశ్యం నింపింది. అసెంబ్లీ స్థానాలను పెంచితే టికెట్ వస్తుందన్న ఆశతో పలువురు నేతలు 'గులాబీ' గూటికి చేరారు. 2019 ఎన్నికల తర్వాతే అసెంబ్లీ సీట్ల పెంపు ప్రక్రియ ఉంటుందని కేంద్రం స్పష్టం చేసింది. ఇదిలాఉంటే రానున్న ఎన్నికల్లో పరకాల నుంచి టికెట్ ఆశిస్తున్న వారిలో కేటీఆర్ మిత్రుడు శ్రీనివాస్‌రెడ్డి, నాగుర్ల వెంకటేశ్వర్లతోపాటు కొండా కుటుంబం నుంచి ఒకరు ఉన్నట్టు ప్రచారం జరుగుతోంది. సిట్టింగ్ నేతను మారిస్తే మాత్రం శ్రీనివాస్‌రెడ్డికే టికెట్ దక్కే అవకాశం ఉన్నట్టు ప్రచారంలో ఉంది. అలాగే వర్ధన్నపేట టికెట్‌ను ఎంపీ పసునూరి దయాకర్, పరంజ్యోతి, న్యాయవాది గుడిమళ్ల రవికుమార్ ఆశిస్తున్నట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి. కేసీఆర్ ఆదేశాల ఈ నేపథ్యంలో ఎమ్మెల్యేలు ప్రజా మద్దతు కోసం తగిన ప్రణాళికలు రూపొందించుకున్నట్టు తెలుస్తోంది.

-ఆంధ్రజ్యోతి, వరంగల్ రూరల్





నేడు న్యాక్ బృందం ఆగమనం

- నేటి నుంచి కేయూలో పర్యటన
- ముస్తాబైన వర్సిటీ క్యాంపస్..
- ముగ్గులతో హరివిల్లులు...
- సకల విభాగాలు సర్వ సన్నద్ధం

సెంటర్‌స్ప్రెడ్‌లో..

విద్యుత్ సిబ్బంది బైక్ ర్యాలీ

వివరాలు:2లో



నాణ్యమైన విద్య

- ప్రభుత్వ బడుల్లో రీడింగ్, రైటింగ్, రీజనింగ్ విధానం
- ప్రత్యేక బోధనతో విద్యాప్రమాణాల పెరుగుదలకు చర్యలు
- ఇప్పటికే ఉపాధ్యాయులకు శిక్షణ పూర్తి
- ఈనెల ఒకటి నుంచే అమలవుతున్న కొత్త పద్ధతి

3





నాసీరకం విత్తనాలను అందించారని ఆందోళన చేస్తున్న రైతులు

నాసీరకం విత్తనాలు ఇచ్చారని రైతు ఆందోళన

పరకాల : తనకు నాసీరకం పత్తివిత్తనాలను ఇచ్చారని ఆరోపిస్తూ.. ఓ రైతు పరకాలలోని ఫర్టిలైజర్ షాపు ఎదుట ఆదివారం ఆందోళన చేశాడు. శాయంపేట మండలం గ్రామశివారు ఆరెపల్లికి చెందిన దామెరకొండ రమేష్ ఖరీఫ్‌లో భాగంగా 8పత్తి విత్తనాలను పట్టణంలోని ఓ ఫర్టిలైజర్ షాపులో కొనుగోలు చేశాడు. ఏడు బస్తాలు ఒక కంపెనీకి చెందినవికాగా.. ఒకబస్తా బతుకమ్మ కంపెనీకి చెందిన సీడ్‌లను కొనుగోలు చేశాడు. తనకున్న నాలుగెకరాల భూమిలో సాలు పత్తిగా విత్తనాలను నాటుకోగా బతుకమ్మ కంపెనీకి చెందిన సీడ్ ఏపుగా ఎదగకపోవడమే కాకుండా పూతకాయలు కాయలేదు. ఈ విషయంపై స్థానిక ఫర్టిలైజర్ యజమానికి పలుమార్లు రైతు విన్నవించినప్పటికీ తనకుతోచిన 4రకాల మందును రైతుచే కొనుగోలు చేయిస్తూ స్ప్రే చేయించాడు. అయినప్పటికీ ఫలితం లేకపోయేసరికి రైతు తనతోటి రైతులతో కలిసి స్థానిక ఫర్టిలైజర్ ఎదుట ఆందోళన చేపట్టగా.. సంబంధిత కంపెనీ నిర్వాహకులను పిలిపించాడు. రెండురోజుల్లో నష్టపరిహారం ఇప్పించేందుకు కృషి చేస్తానని వ్యాపారి బాధిత రైతుకు హామీ ఇవ్వడంతో ఆందోళనను విరమించుకున్నారు.

పాకాల సరస్సుకు జలకళ

నర్సంపేట : నియోజక వర్గంలోని ఖానాపురం మండలంలోని పాకాల సరస్సు జలకళను సంతరించుకొంది. రెండు నెలల క్రితం బోసిపోయిన పాకాల సరస్సు కొన్ని రోజులుగా కురుస్తున్న వానలతో క్రమంగా నీటిమట్టం పెరుగుతోంది. మొత్తం 30అడుగుల నీటిమట్టంకాగా.. ఈ సరస్సులో నీరు ఆదివారం నాటికి 22అడుగులకు చేరింది.

వన భోజనాల సందడి..

పాకాల ఆయకట్టులో వరినాట్లు ముగియడంతో రైతులు, రైతు కూలీలు పాకాలలో వవభోజనాలకు తరలివెళ్తున్నారు. ఆదివారం సెలవుదినం కావడంతో పాకాలలో పర్యాటకుల సందడి నెలకొంది. పాకాల పార్కులో సందడి చేసి ఉల్లాసంగా గడిపారు. కాలువల్లో ఈత కొట్టి ఆనందంగా గడిపారు.

మాదన్నపేట చెరువును సందర్శన

మత్తడి పోస్తున్న మాధన్నపేట చెరువును ఆదివారం రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ చైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి, నర్సంపేట నగర పంచాయతీ చైర్మన్ నాగెల్లి వెంకటనారాయణగౌడ్ కొంతమంది కౌన్సిలర్లతో కలిసి సందర్శించారు. గత నాలుగైదు రోజుల క్రితం ఈ చెరువు తూము షెటర్‌రాడ్ విరిగిపోయి తూములో పడిపోయిన విషయం విదితమే. దీంతో స్పందించిన అధికారులు శనివారం ఇసుక బస్తాలతో తాత్కాలిక మరమ్మతులు చేసి తాళ్లతో తూము రాడ్‌ను జారకుండా కట్టారు. ఈ క్రమంలో తూము మరమ్మతు పనులను వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఐబీ డీఈ సుదర్శన్‌రావు. కౌన్సిలర్లు పెండెం వెంకటేశ్వర్లు, మండల శ్రీనివాస్, వాసం సాంబయ్యతోపాటు నర్సంపేట సీఐ దేవేందర్‌రెడ్డి, యువకులు పాల్గొన్నారు.



మాదన్నపేట చెరువును పరిశీలిస్తున్న నర్సంపేట నగర పంచాయతీ చైర్మన్, కౌన్సిలర్లు

సీటు హుళక్కేనా.!?

☞ సిట్టింగ్ ఎమ్మెల్యేలకే టిక్కెట్ అంటున్న సీఎం ☞ నైరాశ్యంలో ఆశావహులు

■ ఆంధ్రజ్యోతి, వరంగల్ రూరల్

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో సిట్టింగ్ ఎమ్మెల్యేలకే సీటు గ్యారెంటీ అంటూ.. సీఎం కేసీఆర్ చేసిన ప్రకటన ఆశావహుల్లో నైరాశ్యాన్ని నింపింది. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అనంతరం గులాబీ కారు స్పీడుకు మిగిలిన పార్టీలు ఖాళీ అయ్యాయి. కాంగ్రెస్, టీడీపీ నుంచి కీలక నేతలంతా శత్రు వైషమ్యాలను వీడి గులాబీ గూటికి చేరిపోయారు. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు సమయంలో విభజన చట్టంలో అసెంబ్లీ స్థానాలను పెంపు చేస్తారని పేర్కొనడంతో.. నమ్మిన నేతలంతా టీఆర్ఎస్ కండువాను కప్పుకున్నారు. 2019 ఎన్నికల తర్వాతే అసెంబ్లీ సీట్లపెంపు ప్రక్రియ ఉంటుందని ఇప్పటికే కేంద్రం స్పష్టం చేసింది.

తాజాగా సీఎం కేసీఆర్ పార్టీ ముఖ్యులతో హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో వచ్చే ఎన్నికల్లో సిట్టింగ్‌లకే మరో అవకాశం అంటూ ప్రకటన చేశారు. దీంతో కేసీఆర్ ప్రకటననే చాలామంది నేతల భవిష్యత్‌ను ప్రశ్నిస్తోంది. టీఆర్ఎస్ పార్టీ ఆకర్ష్ ప్లాన్‌తో రాజకీయ జన్మనిచ్చి.. అందలం ఎక్కించిన పార్టీలనుకాదని టీఆర్ఎస్ పార్టీలోకి మారిపోయారు.

ప్రస్తుతం ఉమ్మడి జిల్లాలో ఉన్న చాలామంది రాష్ట్రస్థాయి కీలక నేతలంతా టీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారంతా వరంగల్ రూరల్ జిల్లాలోని అసెంబ్లీ టికెట్లపై గంపెడాశలను పెట్టుకొని పార్టీని పట్టుకొని వేలాడుతున్నారు. పరకాల సెగ్మెంట్‌లో నేతలు చాలామంది వచ్చే ఎన్నికల్లో తమ అదృష్టాన్ని పరీక్షించుకోవాలని చూస్తున్నారు.

కాగా, పార్టీ ఆవిర్భావం నుంచి జెండా మోసిన నేతలకు ఇప్పటి వరకు టికెట్లను నిరాకరిస్తూ వస్తున్నారు. గత ఎన్నికల్లో టీడీపీ తరుపున పోటీ చేసిన చల్లా ధర్మారెడ్డి, టీఆర్ఎస్ అభ్యర్థి ముద్దసాని సహోదర్‌రెడ్డిపై గెలుపొందారు. రాష్ట్రంలో రాజకీయ పునరేకీకరణలో భాగంగా టీడీపీ నుంచి గెలుపొందిన ఎమ్మెల్యే చల్లా టీఆర్ఎస్‌లో చేరారు.

పరకాల నుంచి టికెట్ ఆశిస్తున్న వారిలో ప్రధానంగా కేటీఆర్ మిత్రుడు వరికోల్ గ్రామానికి చెందిన శ్రీనివాస్‌రెడ్డి, నాగుర్ల వెంకటేశ్వర్ల పేర్లు వినిపిస్తున్నాయి. వీరితోపాటుగా కొండా కుటుంబం నుంచి కూడా ఒకరు బరిలో దిగే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ప్రస్తుతం సిట్టింగ్ నేతను మారిస్తే మాత్రం శ్రీనివాస్ రెడ్డికే టికెట్ దక్కే అవకాశం ఉన్నట్టు పరకాలలో పేరు ప్రచారంలో ఉంది.

మరోపక్క వర్ధన్నపేట నియోజకవర్గంలో కూడా టికెట్‌ను ఆశించే వారున్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే అరూరి రమేశ్ సొంతఊరు స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలోని జఫర్‌ఘడ్ మండలం ఉప్పుగల్లు గ్రామం. దీంతో వచ్చే ఎన్నికల్లో మార్పులుంటే మాత్రం అరూరి రమేశ్‌కు ఘన్‌పూర్‌కు మార్చే అవకాశం ఉంటుందని వర్ధన్నపేటలో ప్రచారంలో ఉంది.

ఇదిలా ఉంటే ఈ స్థానం నుంచి ప్రస్తుతం వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్‌తో పాటుగా విద్యావేత్త పరంజ్యోతి, న్యాయవాది గుడిమళ్ల రవికుమార్ ఆశిస్తున్నట్టు తెలుస్తోంది. నర్సంపేట నియోజకవర్గంలో మాత్రం పెద్ది సుదర్శన్‌రెడ్డి పేరు మాత్రమే ప్రచారంలో ఉంది. ఇక్కడి నుంచి టికెట్‌ను ఆశిస్తున్న వారు లేకపోవడంతో పెద్దికి ఢోకాలేదని అంటున్నారు. మరోపక్క ఉద్యమ కాలం నుంచి పార్టీకి సేవ చేయడంతో పాటుగా సీఎం కేసీఆర్‌కు అత్యంత సన్నిహితంగా మెలుగుతుండడంతో.. ఆయనకు ముప్పులేదని తెలుస్తోంది.

● సర్వేలతో ధీమా..

తెలంగాణ ప్రాంతంలో అధికార పార్టీ చేపట్టిన మూడు సర్వేల్లో జిల్లాలో టీఆర్ఎస్‌కు ఢోకాలేదని రిపోర్టులు రావడంతో.. టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ధీమాతో ఉన్నారు. మూడు రిపోర్టుల్లో జిల్లాలోని మూడు అసెంబ్లీ సెగ్మెంట్లలో టీఆర్ఎస్ హవా ఉన్నట్టు రావడంతో అధికార పార్టీ నేతలు ఉత్సాహంగా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ఇప్పటికే సీఎం కేసీఆర్ సిట్టింగ్‌లకే సీట్లు అంటూ ప్రకటన చేయడంతో.. రెట్టింపు ఉత్సాహంతో నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు తిరుగుతున్నారు. ప్రభుత్వం తరుపున పథకాలను, చెక్కులను ఇంటింటికెళ్లి పంపిణీ చేస్తూ తమగ్రాఫ్‌ను పెంచుకునే పనిలో పడిపోయారు. మరోపక్క భూ రికార్డుల మార్పుల ప్రక్రియ సందర్భంగా ఎమ్మెల్యేలంతా డిసెంబర్ చివరి వరకు హైదరాబాద్‌కు రావద్దంటూ సీఎం ఆదేశించడంతో నియోజకవర్గాలకే ఎమ్మెల్యేలు పరిమితం అయ్యే పనిలో ఉన్నారు.

● ఇతర పార్టీల వైపుచూపు..

సిట్టింగ్‌లకే చాన్స్‌ంటూ సీఎం నుంచి ప్రకటన రావడంతో ఆశావహులు ఇతర పార్టీనేతలో సంప్రదింపులు జరుపుకుంటున్నారు. ఇంకా ఎన్నికల్లో ఏడాదిన్నర సమయం ఉన్నా కూడా ఇప్పటి నుంచే ఇతర పార్టీల ముఖ్య నేతలతో టచ్‌లో ఉంటున్నారు.

అయితే ఇన్నాళ్లూ టీఆర్ఎస్‌కు సేవచేసినా టికెట్ వచ్చే పరిస్థితి లేకపోవడంతో ప్రత్యామ్నాయ పార్టీలుగా ఉన్న జాతీయ పార్టీలు కాంగ్రెస్, టీడీపీ, బీజేపీల వైపు చూస్తున్నారు. మూడు ప్రధాన ప్రతిపక్ష పార్టీలకు ఎన్నికల్లో బరిలో దిగేందుకు అభ్యర్థులు లేకపోవడంతో టీఆర్ఎస్‌లోని అసంతృప్తులకు గాలంవేసే పనిని ఇప్పటికే చేపట్టారు. ప్రధానంగా పరకాల నియోజకవర్గంలోనే ఎక్కువమంది ఆశావహులు ఉండడంతో ఎవరు ఏ గూటికి చేరుతారనే చర్చలు ఊపందుకున్నాయి.

నేడు టీఎస్‌యూటీఎఫ్ ధర్నా

వరంగల్ రూరల్ కల్చరల్ : కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో పని చేస్తున్న ఉద్యోగుల ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) ఆధ్వర్యంలో వరంగల్ రూరల్ అర్బన్ జిల్లా శాఖల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్నట్లు టీఎస్‌యూటీఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు కె.సోమశేఖర్, పెండెం రాజు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. హన్మకొండ ఏకశిల పార్కువద్ద ధర్నా చేపడుతున్నట్లు తెలిపారు. కేజీబీవీలలో పని చేస్తున్న ఉద్యోగ ఉపాధ్యాయులకు 10న పీఆర్‌సీ ప్రకారం వేతనాలు పెంచాలని మహిళా టీచర్లకు మెటర్నటీ సెలవును ఆరునెలలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాకు అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు, ఉద్యోగులు హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

విద్యుత్ సిబ్బంది బైక్ ర్యాలీ

పరకాల : విద్యుత్ సంస్థలో వన్ యూనియన్ వన్ ఇండస్ట్రీ ఎన్నికలను పురస్కరించుకొని విద్యుత్ సిబ్బంది పట్టణంలో బైక్‌ర్యాలీ నిర్వహించారు. ఆదివారంఐఎన్‌టీయూసీ 327జిల్లా అధ్యక్షుడు కట్ల సదయ్య శాయంపేట మండలంలో జెండాఊపి ర్యాలీని ప్రారంభించగా.. పరకాల మీదుగా భూపాలపల్లి జిల్లా వరకు ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యుత్ సంస్థలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను, కంప్యూటర్ ఆపరేటర్లను, డ్రైవర్స్, అటెండర్లు, స్వీపర్లను పర్మినెంట్ చేయుటకు అహర్నిశలు పోరాడుతున్న యూనియన్ ఐఎన్‌టీయూసీ 327అని అన్నారు. ఇనుగాల శ్రీధర్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. భూపాలపల్లి జిల్లా వర్సింగ్ ప్రెసిడెంట్ నిమ్మల మల్లేశం, కోడెల సత్యనారాయణ, దండు రాంచందర్, సదాశివయ్య, రవీందర్, సురేష్, బాబురావు, బలరాం నాయక్, ప్రభాకర్, శ్రీను, వెంకటేశ్వర్లు, శోభన్ పాల్గొన్నారు.

బొగత.. జనజాతర

వాజేడు (జయంశర్ జిల్లా) : మండలంలోని చీకుపల్లి అటవీ ప్రాంతంలో ఉన్న బొగత జలపాతం సందర్శనకు పర్యాటకుల తాకిడి పెరిగింది. ఆదివారం సెలవుదినం కావడంతో వివిధ ప్రాంతాల నుంచి ఉద్యోగులు, విద్యార్థులు పెద్దసంఖ్యలో తరలివచ్చి బొగత అందాలను ఆస్వాదించారు. జలపాతంలో స్నేహితులు, బంధువులతో కలిసి సందడి చేస్తూ కనిపించారు. వర్షాలకు జలపాతం వరద ప్రవాహంతో ఉప్పొంగి ప్రవహిస్తూ సందర్శకులకు కనువిందు చేస్తోంది. బొగతకు వెళ్లేదారిలో ఉన్న అటవీప్రాంతంలోని ప్రకృతి అందాలను పర్యాటకులు తమ కెమెరాల్లో బంధించుకున్నారు.

పోటెత్తిన పర్యాటకులు...



జలపాతం సందర్శనకు వస్తున్న పర్యాటకులు



బొగత వద్ద సందడి చేస్తున్న పర్యాటకులు

ప్రభుత్వ బడుల్లో త్రీ ఆర్స్ విధానం

రాయపర్తి

చదువులో వెనకబడుతున్న విద్యార్థుల కోసం ప్రభుత్వం నూతన సాంప్రదాయాన్ని అమల్లోకి తెచ్చింది. కనీస అవగాహన కూడా లేని విద్యార్థులను గుర్తించి ప్రత్యేక బోధనలు చేస్తూ వారిని మిగతా విద్యార్థుల్లా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటికే సమగ్ర మూల్యాంకన విధానాన్ని ప్రవేశపెట్టగా, కొత్తగా త్రీ ఆర్స్ (రీడింగ్, రైటింగ్, రీజనింగ్) పద్ధతిని ఈనెల ఒకటో తేది నుంచి అన్ని పాఠశాలలో అమల్లోకి తెచ్చింది. చదువులో వెనకబడిన విద్యార్థులను గుర్తించి తెలుగు, ఇంగ్లీష్, గణితంలో ప్రత్యేక శిక్షణ ఇస్తారు. ప్రతీ రోజు తరగతి పాఠ్యాంశాలతో పాటు మధ్యాహ్నం త్రీ ఆర్‌లను బోధించాల్సి ఉంటుంది.

కొత్త కొత్తగా ముందుకు....

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి నేతృత్వంలో అధికారులు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందజేయడంతోపాటు పూర్తి స్థాయిలో విద్యార్థులు ఆయా సబ్జెక్టుల్లో ఆరితేరి ఉండాలని త్రీఆర్ విధానాన్ని ప్రవేశపెట్టారు. తెలుగు, ఇంగ్లీష్ రాయడం చదవడం, గణితంలో చతుర్విద ప్రక్రియలు పూర్తి చేయడం వంటి అభ్యసన కార్యక్రమాలు చేయిస్తున్నారు. ఇప్పటికే ఉపాధ్యాయులకు గత నెలలో ప్రత్యేకంగా శిక్షణ కూడా ఇచ్చారు. ఎలా బోధన చేయాలనే దానిపై రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణా సంస్థ, సర్వశిక్ష అభియాన్‌లు, సంయుక్తంగా పుస్తకాలు తయారు చేసి పంపిణీ చేశాయి. ఇందులో భాగంగా పిల్లలు, తెలుగు, ఇంగ్లీషు బాషల్లో చిన్న పేరాతో పాటు చిన్న కథలు, గేయాలు, నేర్చుకునే విధంగా వారిని సన్నద్ధం చేయాల్సి ఉంటుంది. ఈ త్రీఆర్ విధానాన్ని అమలు చేయడానికి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కలిసి ఓ క్యాలెండర్‌ను రూపొందించుకోవాలని ఇప్పటికే మార్గదర్శకాలు జారీ అయ్యాయని సమాచారం. కాగా ఈ విధానంపై మాత్రం ఉపాధ్యాయుల్లో భిన్నాభిప్రాయాలు వస్తున్నాయి. ఇటు విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నప్పటికీ, ఉపాధ్యాయులు మాత్రం సమయం సరిపోవడం లేదని వాపోతున్నారు.

త్రీ ఆర్స్ బోధన ఇలా...

- పాఠశాలలో త్రీఆర్ కార్యక్రమాన్ని 45నుంచి 60రోజుల వరకు నిర్వహించాలి.
- ప్రాథమిక పాఠశాలల్లో ఉదయం రెగ్యులర్ తరగతులు బోధించాలి. తెలుగు, ఆంగ్లం, గణితం, పరిసరాల విజ్ఞానాన్ని ఒక్కో సబ్జెక్టుగా బోధించాలి.
- మధ్యాహ్నం మూడు పీరియడ్లు, త్రీఆర్స్ కోసం కేటాయించాలి. పీరియడ్ల వారిగా తెలుగు, ఇంగ్లీష్, గణితం భోధించాలి.
- ప్రధానోపాధ్యాయుడు రెండు నెలల పాటు నిర్వహించే ఈ కార్యక్రమం కోసం ప్రత్యేక కార్యచరణ(టైం టేబుల్) రూపొందించుకోవాలి.
- విద్యార్థులకు ప్రారంభ పరీక్షలు నిర్వహించాలి. ఎంత మంది చతుర్విద ప్రక్రియ చేయగలరో గుర్తించాలి. పరీక్షల అనంతరం త్రీ ఆర్స్‌కు వచ్చిన విద్యార్థులు, రాని విద్యార్థులను వేరు చేసి అభ్యసన తరగతులు ప్రారంభించాలి.

ఉన్నత పాఠశాలల్లో ఇలా చేయాలి...

- పదో తరగతి విద్యార్థులను మినహయించాలి.
- తెలుగు, ఆంగ్లం చదవడం, రాయడం రావాలి. గణితంలో కూడికలు, తీసివేతలు, గుణకారాలు, భాగహారాలకు చెందిన లెక్కలు చేయగలిగి ఉండాలి.
- విద్యార్థులకు ప్రారంభ పరీక్షలు నిర్వహించాలి. త్రీ ఆర్స్ వచ్చిన వారు, రాని వారిని వేరు చేసి వివరాలను ప్రధానోపాధ్యాయుడు తన వద్ద ఉంచుకోవాలి.
- ప్రారంభ పరీక్షల్లో వచ్చిన వారు, రాని వారిని గుర్తించాలి. ఏ సబ్జెక్టుల్లో త్రీ ఆర్స్ రాని వారు ఎక్కువగా ఉన్నారో గుర్తించి గ్రూపులుగా విభజించాలి. 20 నుంచి 30 మందిని కలిపి ఒక గ్రూపుగా విభజించాలి. ఇలా గుర్తించిన తర్వాత ఒక్కోగ్రూపునకు ఉపాధ్యాయులను కేటాయించాలి.
- తెలుగు, సాంఘిక శాస్త్రం, హిందీ సబ్జెక్టుల ఉపాధ్యాయులను తెలుగు కోసం, గణితం, భౌతికశాస్త్రం, ఉపాధ్యాయులను గణితం కోసం ఇంగ్లీషు, జీవశాస్త్రం ఉపాధ్యాయులను ఇంగ్లీషు కోసం బాధ్యతలు అప్పగించాలి.

వరంగల్ రూరల్ జిల్లాలో...

ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు :	459
ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలు :	78
ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలు :	153
మొత్తం పాఠశాలలు :	**690**
మొత్తం విద్యార్థులు :	**51758**

త్రీ ఆర్స్ బోధన లక్ష్యాలు ఇవి....

- త్రీ ఆర్స్ కార్యక్రమం పూర్తయ్యే నాటికి విద్యార్థులు తెలుగు, ఇంగ్లీషులో చదవడం, రాయడం, పాఠాలను అర్థం చేసుకోవడం, అలాగే తెలిసిన విషయాలను ఐదారు వ్యాఖ్యాలతో కూడిన పేరా రాయడం రావాలి.
- త్రీ ఆర్స్ వచ్చిన వారు తెలుగు ఇంగ్లీషులలో కథలు, పాటలు, గేయాలు, వ్యాసాలు, శతక పద్యాలు దారాళంగా చదివి అర్థం చేసుకోగలగాలి. చిన్న కథలు, వ్యాసాలు, దరఖాస్తులు, లేఖలు, సంభాషణలు, రాయగలిగేలా అభ్యసనం చేయించాలి.
- త్రీ ఆర్స్ వచ్చిన వారికి 6,7,8 తరగతుల లోని గణిత అధ్యాయాలకు సంబంధించి ప్రాథమిక భావాలపై అవగాహన కల్పించాలి.

విద్యార్థుల్లో మార్పు వస్తుంది..

సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయుడు, కొండూరు



త్రీ ఆర్స్ విధానం వల్ల విద్యార్థుల్లో చాలా మార్పు వస్తుంది. విద్యార్థి ప్రతీ అంశంపై అవగాహన పెంచుకుంటాడు.వెనుకబడిన సబ్జెక్టుల్లో పరిజ్ఞానం పెంచుకునేందుకు దోహదపడుతుంది. కార్యక్రమానికి ప్రభుత్వం కేవలం 60 రోజులు మాత్రమే విధించింది. దీన్ని మరింత పెంచాలి.దీంతో వెనుకబడ్డ విద్యార్థులకు న్యాయం చేయడానికి అవకాశం ఉంటుంది.

శాయంపేటలో ఐఎన్‌టీయూసీ ర్యాలీ



శాయంపేటలో ర్యాలీ తీస్తున్న ఐఎన్‌టీయూసీ నాయకులు

శాయంపేట: మండల కేంద్రంలో ఐఎన్‌టీయూసీ 327 యూనియన్ నాయకులు ఆదివారం బైక్ ర్యాలీ తీశారు. సెప్టెంబర్ 8న జరగనున్న ఎన్నికల్లో చక్రం గుర్తుకు ఓటువేసి గెలిపించాలని వారు నినాదాలు చేశారు. విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు, స్పాట్ బిల్డర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, డ్రైవర్లు, అటెండర్లను పర్మినెంట్ చేయుటకు అహర్నిశలు పోరాడుతున్న యూనియన్ ఐఎన్‌టీయూసీ అని పేర్కొన్నారు. కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు కందికట్ల బాబు, డివిజన్ అధ్యక్షుడు కట్ల సదయ్య, కార్యదర్శి నిమ్మల మల్లేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ మహిపాల్‌రెడ్డి, ములుగు డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు కోడెల సత్యనారాయణ, దండు రాంచందర్, కార్మికులు సదాశివయ్య, రవీందర్, సురేష్, బాపురావు, బలరాంనాయక్, ప్రభాకర్, శ్రీను, వెంకటేశ్వర్లు, శోభన్‌లు పాల్గొన్నారు.

ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి మృతి

గీసుగొండ: గ్రేటర్ వరంగల్ 3వ డివిజన్ కీర్తినగర్‌కాలనీకి చెందిన ఎస్.డీ ఖాజ (38) ఆర్థిక ఇబ్బందులతో ఆదివారం ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మొగిలిచర్ల గ్రామానికి చెందిన ఖాజ కొంత కాలంగా భార్య సలీమాతో కలిసి కీర్తినగర్‌లో ఉంటూ వరంగల్‌లోని ఓ బారుషాపులో వేయిటర్‌గా పనిచేస్తూ రోజుకు రూ.150 సంపాదించే వాడు. దీంతో కుటుంబం గడవటం కష్టంగా మారింది. ఈ క్రమంలో అప్పులతో మద్యానికి బానిసయ్యాడు. కాగా ఆదివారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరూలేని సమయంలో ఖాజ ఫ్యాన్‌కు ఉరేసుకున్నాడు. అతడి భార్య సలీమా ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై రామకృష్ణ తెలిపారు.

ప్రమాదవశాత్తు గొర్రెల కాపరి మృతి



పైడి మృతదేహం

నల్లబెల్లి: గొర్రెలమందతో వెళుతూ ప్రమాదవశాత్తు పెద్ద నీటిగుంతలో పడి ఓ గొర్రెల కాపరి మృతి చెందిన సంఘటన మండలంలో ఆదివారం వెలుగు చూసింది. కుటుంబసభ్యుల కథనం ప్రకారం.. మండలంలోని రుద్రగూడెం గ్రామానికి చెందిన గుండెబోయిన పైడి (20) అదే గ్రామానికి చెందిన పిండి కొమురయ్య అనే వ్యక్తి గొర్రెలకు కాపరిగా పనిచేస్తున్నాడు. యథావిధిగా యజమానితో కలిసి శనిగరం శివారులోని ఎస్సారెస్పీ కెనాల్ కట్ట కింది వైపు గొర్రెలను తోలుకెళ్లారు. గొర్రెల మంద వెనుక వెళ్తున్న పైడి ఒడ్డుపై నుంచి ప్రమాదవశాత్తు కాలుజారి నీటి గుంతలో పడి మునిగిపోయాడు. గమనించిన యజమాని కేకలు వేయడంతో సమీపంలోని రైతులు అక్కడికి చేరుకున్నారు. అప్పటికి పైడి నీటిపైకి రాకపోవడంతో చేపలు పట్టె వలలతో గాలించిన ఫలితం లేకుండా పోయింది. ఓ వ్యక్తి నీటిలోకి దిగి గాలింపు జరిపి మృతదేహన్ని పైకి తీసుకవచ్చాడు. అప్పటికే పైడి మృతిచెందడంతో కుటుంబసభ్యులు పోలీసులకు సమాచారం అందించారు. అతడికి తల్లిదండ్రులు మల్లమ్మ, పోశాలు ఉన్నారు. హెడ్‌కానిస్టేబుల్ యాకయ్య సంఘటన స్థలానికి చేరుకోని మృతిపై దర్యాప్తు జరిపారు.

'అంతరించి పోతున్న కళను బతికించాలి'

పరకాల: అంతరించిపోతున్న జానపద కళల్ని తిరిగి బతికించాలని జడ్పీటీసీ పాడి కల్పనాదేవి అన్నారు. ఆదివారం స్థానిక అమరధామంలో రాష్ట్ర జానపద కళాకారుల సంఘం వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కల్పనాదేవి మాట్లాడుతూ సోమవారం ప్రపంచ జానపద దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలో నిర్వహించే సభా కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు జిల్లా స్థాయి కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు. ముఖ్య అతిథులుగా పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, ఎంపీ పసునూరి దయాకర్, కలెక్టర్ ప్రశాంత్ జీవన్‌పాటిల్, డీపీఆర్‌వో కిరణ్మయి, జానపద కళాకారుల సంఘం జోనల్ అధ్యక్షుడు గడ్డం సుధాకర్ హాజరవుతారని అన్నారు. అన్ని రంగాలకు చెందిన కళాకారులచే అంబేద్కర్ విగ్రహం నుంచి ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో జోనల్ సలహాదారుడు కాటూరి శ్రీధరాచార్య, జోనల్ ఉపాధ్యక్షులు నిమ్మల రాజు, జోనల్ నాయకులు శనిగరపు సాంబయ్య, భూక్య శ్రీనివాస్, గోల్కొండ వెంకన్న, మండల అధ్యక్షులు పాల్గొన్నారు.



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కల్పనాదేవి

అమరవీరుల జిల్లాగా ఏర్పాటు చేయాలి

క్రైస్తవుల ప్రార్థనలు



ర్యాలీ నిర్వహిస్తున్న క్రైస్తవులు

పరకాల: పోరాటాల పురిటిగడ్డ పరకాలను అమరవీరుల జిల్లాగా ఏర్పాటు చేయాలని అఖిలపక్ష నాయకులు, క్రైస్తవ సోదరులు అన్నారు. ఆదివారం స్థానిక అంబేద్కర్ సెంటర్ నుంచి బస్టాండ్ కూడలి మీదుగా అమరధామం వరకు పట్టణంలోని క్రైస్తవ సోదరులు ర్యాలీ నిర్వహిస్తూ పరకాలను జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయాలని నినాదాలు చేశారు. అమరధామంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా క్రైస్తవ సోదరులు మాట్లాడుతూ పరకాలపై చిత్తశుద్ధి ఉన్న నాయకులైతే అధికార పార్టీ నాయకులు ఉద్యమంలో కలిసివచ్చి జిల్లా కేంద్రం ఏర్పడేంత వరకు తమవంతు కృషిగా పోరాడాలని అన్నారు. కార్యక్రమంలో క్రైస్తవ సోదరులు థామస్, శ్యామెల్, డెవిడ్‌పాల్, జోసప్, దేవదాస్, ప్రభాకర్, రాజవీరు తదితరులు పాల్గొన్నారు.

'సంక్షేమ హాస్టళ్లలో మౌలిక సౌకర్యాలు కల్పించాలి'

నర్సంపేట టౌన్ : ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో మౌలిక సౌకర్యాలు కల్పించాలని ఏఐఎఫ్‌డీఎస్ జిల్లా అధ్యక్షుడు జన్ను రమేష్ డిమాండ్ చేశారు. ఆదివారం నర్సంపేటలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ హాస్టళ్లలో దోమ తెరలు పంపిణీ చేయాలని, మెడికల్ క్యాంప్‌లు ఏర్పాటు చేయాలన్నారు. రెగ్యూలర్ వార్డెన్ పోస్టులను భర్తీ చేయాలని, స్వంత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. సక్సెస్ పాఠశాలలకు కంప్యూటర్ టీచర్స్‌ను నియమించాలని, విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయాలని కోరారు. ఈసమావేశంలో అరుణ్, రాజు, వంశీ, హరీష్ పాల్గొన్నారు.

'చంద్ర పుల్లారెడ్డి శతజయంతి సభను విజయవంతం చేయాలి'

నర్సంపేట టౌన్ : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ వరంగల్ రూరల్, అర్బన్, జయశంకర్ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో 30న జరిగే భారత విప్లవోద్యమ వేగుచుక్క గోదావరిలోయ ప్రతిఘటనోద్యమ సారథి చంద్రపుల్లారెడ్డి శతజయంతి సభను విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా నాయకుడు ఆబర్ల రాజన్న పిలుపునిచ్చారు. నర్సంపేట పట్టణంలో ఆదివారం సభ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. 30న జరిగే పుల్లారెడ్డి శతజయంతి సభకు జిల్లాలోని అన్ని మండలాల పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నాలని కోరారు. విప్లవోద్యామానికి పుల్లారెడ్డి అందించిన పోరాట వారసత్వాన్ని వివరించారు. ఈ సభకు కేంద్రకమిటీ నాయకురాలు పి.టాన్యా, పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎస్.వెంకటేశ్వర్లు హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐకెఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు మొగిలి ప్రతాప్‌రెడ్డి, పీవైఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎలకంటి రాజేందర్, తోటకూరి రాజు, తిరుపతి, వెంకటస్వామి, తదితరులు పాల్గొన్నారు.



నర్సంపేటలో సభ వాల్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న న్యూడెమోక్రసీ నాయకులు

చిత్తడిగా మారిన రోడ్లు.. అవస్థలు పడుతున్న ప్రజలు



బురదతో చిత్తడిగా మారిన సర్వాపురం రోడ్డు



వరంగల్ రోడ్‌లోని వైఎస్సార్ విగ్రహం ఎదురు కాలనీలో బురద రోడ్డు

నర్సంపేట టౌన్ : వారం రోజులుగా కురుస్తున్న వర్షాలతో నర్సంపేట పట్టణంతో పాటు పట్టణ శివారులోని అంతర్గత మట్టి రోడ్లు బురదమయమై చిత్తడిగా తయారయ్యాయి. బురద రోడ్లపై వాహనాల రాకపోకలు, పాదచారులు నడవడానికి నానా అవస్థలు పడుతున్న పరిస్థితి నెలకొంది. నర్సంపేట మేజర్ గ్రామ పంచాయతీ నుంచి నగర పంచాయతీగా అప్‌గ్రేడ్ ఐనప్పటికీ పట్టణంలోని అంతర్గత రోడ్లు అధ్వానస్థితిలో ఉండిపోయాయి. నగర పంచాయతీ పరిధిలో సర్వాపురం, ద్వారకపేట గ్రామాలు విలీనమైనప్పటికీ సర్వాపురం, ద్వారకపేట రోడ్ల నిర్మాణం జరగలేదు. దీంతో ప్రతీ ఏడాది వర్షకాలంలో రెండు గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

సర్వాపురంలోని మహబూబాబాద్ రోడ్ నుంచి భారత్ గ్యాస్ గోదాం మీదుగా పాకాలకు వెళ్లే మట్టి రోడ్డు బురదమయంగా మారడంతో సర్వాపురం గ్రామస్థులతో పాటు పాకాలకు వెళ్లే పర్యాటకులు, రైతులు బురదరోడ్డుపై ప్రయాణించడానికి తంటాలు పడుతున్నారు. వరంగల్ రోడ్‌లో వైఎస్సార్ విగ్రహం ఎదురు వీధిలో రోడ్డు నిర్మాణం లేకపోవడంతో చిన్నపాటి వర్షానికే రోడ్డంతా చిత్తడిగా మారుతున్నదని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇవే కాకుండా హనుమాన్‌వీధి, ఎన్టీయార్‌నగర్, చర్చకాస్ తదితర కాలనీల్లో అంతర్గత రోడ్లు గుంతలమయమై వాహనచోదకులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అంతర్గత రోడ్ల అభివృద్ధితో పాటు మట్టి రోడ్లను సీసీ రోడ్లుగా మార్చాలని ప్రజలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

'వినాయక నిమజ్జనాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలి'

నల్లబెలి : గణపతి ఉత్సవాలను శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా నిర్వహించుకోవాలని ఏసీపీ దాసరి మురళీధర్ అన్నారు. ఆదివారం మండలకేంద్రంలోని పెద్దచెరువును ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా చెరువులో నిమజ్జనం చేసే వినాయక విగ్రహాల వివరాలను సర్పంచ్ కొత్తపెల్లి కోటిలింగాచారిని అడిగి తెలుసుకున్నారు. అలాగే నిమజ్జనానికి చేపట్టాల్సిన ఏర్పాట్లు తదితర అంశాలపై పలు సూచనలు చేశారు. ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం గ్రామంలో వ్యాపారులు ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని సందర్శించి, ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రంలో సీఐ బోనాల కిషన్, హెడ్‌కానిస్టేబుల్ యాకయ్య, టీఆర్‌ఎస్ మండల అధ్యక్షకార్యదర్శులు ప్రవీణ్, పెద్దమోహన్‌రెడ్డి, ఉపసర్పంచ్ ప్రభాకర్, సమ్మయ్య, ప్రకాశ్, నన్నెసాహెబ్ తదితరులు పాల్గొన్నారు.



నల్లబెల్లి పెద్దచెరువును పరిశీలిస్తున్న ఏసీపీ మురళీధర్, సీఐ కిషన్

'హామీలను అమలు చేయని ముఖ్యమంత్రి'

నల్లబెల్లి : రాష్ట్రంలో హామీలను అమలు చేయని ముఖ్యమంత్రిగా కేసీఆర్ చరిత్రలో నిలిచిపోయాడని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్, జాతీయ కౌన్సిల్ సభ్యుడు మాలోతు మహేంద్రనాయక్ అన్నారు. ఆదివారం మండలకేంద్రంలో పెర్మాండ్ల రాజ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన మండలస్థాయి కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోదీ దేశంలో ప్రజలకు 70 సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాడన్నారు. సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. ఈసమావేశంలో కొత్తపెల్లి రవీందర్, రమేష్, నూటెంకి మొగిలి, రేవూరి నర్సింహరెడ్డి, బాలు రమేష్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

'ఆర్‌పీల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలి'

నర్సంపేట టౌన్ : మెప్మాలో పని చేస్తున్న ఆర్‌పీ(రిసోర్స్ పర్సన్)ల రాష్ట్ర సదస్సు 30న తెలంగాణ భవనంలో జరుగుతుందని, ఈ సదస్సుకు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని టీఆర్‌ఎస్‌కెవీ జిల్లా ఇన్‌చార్జి గోనె యువరాజ్ పిలుపునిచ్చారు. ఆర్ అండ్‌బీ అతిథి గృహంలో ఆదివారం ఆర్‌పీల యూనియన్ జిల్లా కమిటీ సమావేశం హైమా అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రాంతం(అర్బన్ సెంటర్)లో పని చేస్తున్న ఆర్‌పీలను సెర్ఫ్ నుంచి వేతనాలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఉందని, అందులో భాగంగానే రాష్ట్ర సదస్సు జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో కె.లక్ష్మినారాయణ, శ్రీలత, పద్మ, మాధవి, సరోజన, మంజుల పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న యువరాజ్

'సేవా కార్యక్రమాల్లో విద్యార్థులు భాగస్వామ్యం కావాలి'

నర్సంపేట : విద్యతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో విద్యార్థులు భాగస్వామ్యం కావాలని బిట్స్ చైర్మన్ డాక్టర్ ఏ.రాజేంద్రప్రసాద్‌రెడ్డి పిలుపునిచ్చారు. పట్టణంలోని ద్వారకపేట రోడ్‌లోని ఎంఏఆర్ ఫంక్షన్‌హాల్‌లో ద్వితీయ సంవత్సరం విద్యార్థులు, మొదటి సంవత్సరం విద్యార్థులకు స్వాగతం పలుకుతూ ఆదివారం సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ సమాజంపై ప్రతీ విద్యార్థి అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బాలాజీ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రాంరాజ్, ఏవో సురేష్, మేనేజర్ యాదగిరి, గోవర్ధన్‌రెడ్డి, అధ్యాపకులు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. అనంతరం బాలాజీ కళాశాల విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు అందరిని అలరింపజేశాయి.



మాట్లాడుతున్న రాజేంద్రప్రసాద్‌రెడ్డి



నృత్యం చేస్తున్న బాలాజీ కళాశాల విద్యార్థినులు

భారత్ ఆటో యూనియన్ ఎన్నిక

నెక్కొండ : భారత్ ఆటో యూనియన్ అధ్యక్షుడిగా భూక్య శ్రీను, ఉపాధ్యక్షుడి రాపాక అయిలయ్య, కార్యదర్శిగా మూల అవేందర్, కోశాధికారిగా గండు వెంకన్న, సభ్యులుగా సీతారాం, యాకయ్య, మల్లేశం, వెంకన్న, వెంకటేశ్‌ను ఎన్నుకున్నట్లు గౌరవ అధ్యక్షుడు పుండరీకం ఆదివారం తెలిపారు.

ముగ్ధుంపురంలో కబడ్డీ క్రీడలు

చెన్నారావుపేట : మండలంలోని ముగ్ధుంపురంలో ఆదివారం గౌడ సంఘం ఆధ్వర్యంలో కబడ్డీ క్రీడలను సర్పంచ్ అరుణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వెంకన్న, రాకేశ్, రవి, చింటు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక

చెన్నారావుపేట : మండలంలోని అమీనాబాద్ గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా బండి బాలరాజు, ఉపాధ్యక్షులుగా రూపిరెడ్డి రమణారెడ్డి, మంగియా, ప్రధాన కార్యదర్శిగా మంగ రవి, సహాయ కార్యదర్శిగా మైబు, కోశాధికారిగా సంపత్‌రెడ్డి, గౌరవాధ్యక్షుడిగా మల్లేశం, సభ్యులుగా 9 మందిని ఎన్నుకున్నట్లు ఎంపీపీ అశోక్ తెలిపారు.

'నల్లబెల్లి మండలానికి 11 సబ్సిడీ ట్రాక్టర్లు'

నల్లబెల్లి : మండలానికి 11 సబ్సిడీ ట్రాక్టర్లు కేటాయించినట్లు ఏవో పరమేశ్వర్ తెలిపారు. కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ 10 జనరల్ 50శాతం, 1 ఎస్సీలకు 95శాతం సబ్సిడీపై ఇవ్వనున్నామన్నారు. రైతులు 5వరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అలాగే వివిధ వ్యవసాయ యంత్రాలు అందుబాటులో ఉన్నాయన్నారు.

గొర్రెల యూనిట్ల పంపిణీ

ఖానాపురం : మండలంలోని ధర్మరావుపేటలో ఆదివారం రాయితీ గొర్రెల యూనిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి అతిథిగా హాజరైన టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వేములపల్లి ప్రకాష్‌రావు 36 యూనిట్లను యాదవులకు పంపిణీ చేసి మాట్లాడారు. ప్రభుత్వ రాయితీలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కుమారస్వామి, టీఆర్‌ఎస్ నాయకులు శ్రీనివాస్‌గౌడ్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి 5
సోమవారం 28 ఆగస్టు 2017
●వరంగల్ రూరల్
వర్ధన్నపేట నర్సంపేట ZONE

'బీజేపీ పాలనలో ప్రజలకు అందని సంక్షేమ పథకాలు'

నెక్కొండ : బీజేపీ పాలనలో సంక్షేమ పథకాలు ప్రజలకు అందడం లేదని ఎంసీపీఐ(యూ) జిల్లా కార్యదర్శి గాదగోని రవి ఆరోపించారు. ఆదివారం నెక్కొండలో జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్డీఏ ప్రభుత్వ పాలనలో సాధులు, సన్యాసులు, బాబాల అగడాలు మితిమీరి పోయాయన్నారు. వీటిని అడ్డుకోవాల్సిన బీజేపీ ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్లుగా వ్యవహరిస్తుందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కన్నం వెంకన్న, మేకల యాదగిరి, జల్లి బుచ్చయ్య, సీతారాములు, ఉప్పలయ్య, సాంబయ్య పాల్గొన్నారు.

మండపాల నిర్వాహకులదే బాధ్యత

వినాయక ఉత్సవాలపై పోలీసుల సూచన
ప్రమాదాల నివారణకు చర్యలు

నెక్కొండ : వినాయక ఉత్సవాల ప్రారంభం నుంచి నిమజ్జనం వరకు చేపట్టే పలు కార్యక్రమాల్లో ఎలాంటి అపస్రుతులు జరగకుండా చూడాల్సిన బాధ్యత ఆయా గణేశ్ మండపాల నిర్వాహకులదేనని నెక్కొండ సీఐ వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేసిన గణేశ్ మండపాలను ఆదివారం పోలీసు అధికారులతో కలిసి సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గణేశ్ మండపాల నిర్వాహకులు పాటించాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. గణేశ్ ఊరేగింపు ఉత్సవాల సందర్భంగా నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసుల సూచనల మేరకు నడుచుకోవాలన్నారు. నిబంధనలను అతిక్రమించిన వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. గణేశ్ నిమజ్జనం చేసే చెరువులను ఆయన పరిశీలించారు. చెరువుల వద్ద విద్యుత్, రహదారి సౌకర్యాలను కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మిథున్, ఏఎస్సై అన్నారావు పాల్గొన్నారు.


నెక్కొండలో గణేశ్ మండపాల నిర్వాహకులకు సూచనలు చేస్తున్న సీఐ

రాయపర్తిలో...

రాయపర్తి : మండలంలోని కొత్తూరు శివారు గుంటూరుపల్లి శ్రీరామ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వినాయక మండపం వద్ద నెలవెల్లి భావన సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఏసీపీ దుర్గయ్య యాదవ్, ఎస్సై శ్రీధర్ ప్రారంభించి, పలువురికి వడ్డించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ అన్ని దానాల్లోకెల్లా అన్నదానం చాల గొప్పదన్నారు. ఉత్సవాల్లో ఎలాంటి అపశ్రుతులు జరగకుండా నిర్వాహకులు చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుల్తాన్ సారయ్య, ఎంపీటీసీ రజిత, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

'అంతరించి పోతున్న జానపద కళను పరిరక్షించాలి'


సమావేశంలో మాట్లాడుతున్న దేవేందర్

నర్సంపేట : అంతరించిపోతున్న జానపద కళను కళాకారులు, ప్రజలు పరిరక్షించాలని తెలంగాణ జానపద కళాకారుల సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు దార దేవేందర్ అన్నారు. నర్సంపేటలోని రామకృష్ణ కళాశాల ఆవరణలో కళాకారుడు చంద్రమౌళి అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. జానపద కళలకు పుట్టినిల్లుగా విరాజిల్లుతున్న ఓరుగల్లు జిల్లా నుంచే జానపద కళలను పరిరక్షించేందుకు కళాకారులు పాటుపడాలని ఆయన పిలుపునిచ్చారు. చిందు, యక్షగాన, శారద, భజన, ఒగ్గు, డోలు, చిరుతల రామాయణాల వంటి కళారూపాలు ప్రజలను ఎంతో చైతన్యవంతం చేస్తాయన్నారు. ప్రభుత్వం జానపద కళాకారులను ఆదుకొని కళలను ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాకారుల సంఘం ఉమ్మడి జిల్లాల కన్వీనర్ శ్రీనివాస్, శంకర్, భాస్కర్, శ్రీనివాస్, లక్ష్మణ్, హైమా, శిరీషా పాల్గొన్నారు.

వర్ధన్నపేటలో...

వర్ధన్నపేట : నేడు పరకాలలో నిర్వహించనున్న జానపద ఉత్సవాల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కళాకారుల సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు గడ్డం సుధాకర్ కోరారు. ఆదివారం మండలకేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ సోమవారం ఉదయం 11 గంటలకు పరకాలలో ప్రారంభమయ్యే ఈ ఉత్సవాలకు జిల్లాలోని జానపద కళాకారులు యక్షగానం, డప్పు, ఉద్యమ కళాకారులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. ఈ సమావేశంలో రాజు, రమేష్, సమ్మయ్య, కుమారస్వామి, బాబు, కృష్ణ, రంగయ్య పాల్గొన్నారు.

'ఎస్సీ వర్గీకరణ సాధనకై ఐక్యంగా ఉద్యమించాలి'

వర్ధన్నపేట : ఎస్సీ వర్గీకరణ సాధించేందుకు ఐక్యంగా ఉద్యమించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొండేటి సారంగపాణి మాదిగ కోరారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎస్సీవర్గీకరణ కోసం 23 ఏళ్లుగా ఉద్యమించాం. అడ్డంకులను, అవాంతరాలను, సవాళ్లను ఎదుర్కొని నిలబడి పోరాడామన్నారు. వర్గీకరణకు చట్టబద్దత కల్పించాలంటే రాజ్యాంగ పరంగా సవరణ చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వాలు మారుతున్నా ఎస్సీవర్గీకరణ అంశంలో పురోగతి లేదన్నారు. రాష్ట్ర సాధనలో ముందుండి ఉద్యమానికి ఊపిరిపోసిన దళితులను కేసీఆర్ విస్మరించారని దుయ్యబట్టారు. దేశం మొత్తం ఒకేపన్ను అనే అంశంతో రాజ్యాంగంలో లేని జీఎస్టీ అంశాన్ని సవరణతో అమల్లోకి తెచ్చిన ప్రభుత్వం ఎస్సీవర్గీకరణను దాటవేస్తుందని విమర్శించారు. నాలుగు కోట్ల ప్రజల గుండెలను మేల్కొల్పడానికి ఎంతోమంది అమరులయ్యారని టీఆర్ఎస్ జెండా కప్పిన కేసీఆర్ గద్దెనెక్కాక 350 మంది మాత్రమే అమరులయ్యారని ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు. దళితులు ఓటుహక్కును వినియోగించుకుని రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలని కోరారు.

ఆర్చరీ క్రీడాకారిణికి సన్మానం

పర్వతగిరి : మండలంలోని కల్లెడకు చెందిన ఆర్చరీ క్రీడాకారిణి వేమునూరి శారదను ఆర్డీఎఫ్ పాఠశాల ఉపాధ్యాయులు, కళాశాల అధ్యాపకులు ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ యాకయ్య, పాఠశాల హెచ్ఎం శ్రీధర్ మాట్లాడుతూ ఆర్డీఎఫ్ పూర్వ విద్యార్థిని శారద ఒకవైపు ఉద్యోగం చేస్తూనే పలు అంతర్జాతీయ వేదికలపై ఉత్తమ ప్రతిభ కనబరిచి పతకాలను సాధిస్తున్నట్లు తెలిపారు. శారద సాధించిన పతకాలతో ఆర్డీఎఫ్ కీర్తి మరింత పెరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ జనార్దన్, ఆర్చరీ కోచ్ చందూలాల్ తదితరులు పాల్గొన్నారు.


సన్మానిస్తున్న ఆర్డీఎఫ్ ఉపాధ్యాయులు

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదానం

వర్ధన్నపేట : గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని ఇల్లందలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద ఆదివారం ప్రత్యేక పూజల అనంతరం ఎంపీపీ రవీందర్‌రావు అన్నదానం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఉపేందర్, టీఆర్ఎస్ ఐనవోలు మండల అధ్యక్షుడు సంపత్‌కుమార్, సంఘం అధ్యక్షుడు గుండా కృష్ణమూర్తి, కార్యదర్శి రమేష్, ఎంపీటీసీలు సుంకరి సాంబయ్య, గొడిశాల శ్రీనివాస్, యాదగిరి, ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయాలకు ముస్లిం భక్తుడు విరాళం


ఆలయ పూజారికి చెక్కును అందిస్తున్న బాషమియా

పర్వతగిరి : మండలంలోని అన్నారంషరీఫ్ గ్రామంలోని శివాలయం, ఆంజనేయస్వామి ఆలయాలకు గ్రామానికి చెందిన ఎస్కే.బాషమియా అనే ముస్లిం భక్తుడు రెండు ఆలయాలకు సంబంధించిన సిబ్బందికి వేతనాలను విరాళంగా అందజేశారు. పూజారికి రూ.2 వేలు, స్వీపర్‌కు రూ.వెయ్యి వేతనంగా ఏడాది కాలానికి రూ.36 వేలను చెక్కు రూపంలో ఆదివారం గ్రామస్థుల సమక్షంలో అందించారు. ఆలయాలకు తన జీవితకాలంపాటు వేతనాలను విరాళంగా ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. భాషమియాను గ్రామస్థులు కృష్ణ, సాంబయ్య, పంతులు తదితరులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆయన కుటుంబసభ్యులు ఆజాద్, రియాజ్, సలీం, అమ్జద్ తదితరులు పాల్గొన్నారు.

'సభ్యత్వ నమోదును విజయవంతం చేయాలి'

పర్వతగిరి : విశ్వబ్రాహ్మణ సంక్షేమసంఘం సభ్యత్వనమోదును విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా కన్వీనర్ వంగాల శాంతికృష్ణ అన్నారు. ఆదివారం మండలంలోని కల్లెడలో విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు వీరాచారికి సభ్యత్వ నమోదు పుస్తకాలను అందించిన అనంతరం ఆయన మాట్లాడారు. విశ్వబ్రాహ్మణులంతా సంఘంలో సభ్యత్వాలు నమోదు చేసుకుని ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

'రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న ప్రభుత్వాలు'

నర్సంపేట : రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా రైతులు, పార్టీ కార్యకర్తలు ఉద్యమించాలని సీపీఐ(ఎంఎల్) నర్సంపేట జోనల్ కమిటీ కార్యదర్శి మోడెం మల్లేషం పిలుపునిచ్చారు. నర్సంపేటలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సామ్రాజ్యవాదులు బహుళజాతి సంస్థలు కార్పొరేట్ శక్తుల ప్రయోజనాల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పాటుపడుతూ రైతాంగ సంక్షేమాన్ని విస్మరిస్తున్నాయన్నారు. పంటలకు గిట్టుబాటు ధరలేక పెట్టిన పెట్టుబడులు చేతికందక రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నా పాలకులు పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పంటలకు గిట్టుబాటు ధరను ముందుగానే ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతుకూలీ సంఘం జిల్లా కార్యదర్శి ఈర్ల పైడి, అశోక్, రాంచందర్, గౌరయ్య, స్త్రీ సంఘటన జిల్లా కార్యదర్శి మోడెం శ్రీలత, అధ్యక్షురాలు ఈర్ల పద్మ, తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న మోడెం మల్లేష్

వినాయక మండపాల్లో అన్నదానం

దుగ్గొండి : మండలంలోని నాచినపల్లిలోని కాపువాడలో ప్రతిష్ఠించిన వినాయక విగ్రహం వద్ద ఆదివారం అన్నదానం నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాల్లో ప్రతిష్ఠించిన వినాయక విగ్రహాల వద్ద నిర్వాహకులు ప్రత్యేక పూజలు చేశారు.

నెక్కొండలో...

నెక్కొండ : గణేశ్ నవరాత్రుల్లో భాగంగా మండలంలోని అప్పల్‌రావుపేటలో ఆదివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గణేశ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు బందు లక్ష్మణ్ మాట్లాడుతూ అన్ని దానాల్లో కెల్ల అన్నదానం గొప్పదన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి నల్ల అశోక్‌కుమార్, సభ్యులు గుద్దేటి దామోదర్, బొళ్ల భూపాల్, మారోజు వెంకటేశ్వర్లు, తిప్పని సుధాకర్, వడ్డే వేణు, బందు జనార్దన్, గోనె అయిలయ్య, తదితరులు పాల్గొన్నారు.

పాఠకులకు సూచన:

క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు.

బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు.

పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

- మేనేజర్

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో సబ్‌జైల్లో గ్రంథాలయం



సబ్‌జైల్లో గ్రంథలయాన్ని పరిశీలిస్తున్న సీఐ దేవేందర్‌రెడ్డి తదితరులు

నర్సంపేట : నర్సంపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని సబ్ జైల్లో ఏర్పాటు చేసిన పరివర్తన గ్రంథలయాన్ని టౌన్ సీఐ దేవేందర్‌రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. లయన్స్ క్లబ్ సభ్యుల ద్వారా సేకరించిన 100 వివిధ రకాల పుస్తకాలతో సబ్ జైల్లో గ్రంథాలయాన్ని లయన్స్‌క్లబ్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు సబ్ జైల్లో ఉన్న ఖైదీలు పుస్తక పఠనం చేస్తే వారిలో పరివర్తన వస్తుందన్నారు. అనంతరం సబ్ జైల్లోని ఖైదీలకు జైలు సిబ్బందికి లయన్స్‌క్లబ్ ఆధ్యక్షుడు డాక్టర్ ఎం.భరత్‌రెడ్డి, డాక్టర్ రాజేశ్వర్‌రావు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ కార్యదర్శి ప్రతాప్, కోశాధికారి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు చింతల నిరంజన్, కోఆర్డినేటర్ భాస్కర్, ఇంద్రా సేనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'పద్ధతి మార్చుకోకుంటే క్రమశిక్షణ చర్యలు'



నల్లబెల్లిలో విలేకరులతో మాట్లాడుతున్న మోహన్‌రెడ్డి

నల్లబెల్లి : పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ, అక్రమంగా భూమిని ఆక్రమించిన జడ్పీ వైస్‌చైర్మన్ చెట్టుపల్లి మురళీధర్ తన పద్ధతిని మార్చుకోకుంటే క్రమశిక్షణ చర్యలు తప్పవని టీడీపీ మండల అధ్యక్షుడు మామిండ్ల చిన్నమోహన్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి రేవూరి ప్రకాశ్‌రెడ్డి నల్లబెల్లిలో పార్టీ అవసరాల కోసం కొనుగోలు చేసిన 20 గుంటల భూమిని మురళీధర్ అక్రమించి తన పేరుతో పట్టా చేసుకొన్నాడన్నారు. అలాగే పార్టీ నుంచి జడ్పీటీసీగా గెలిచి, జడ్పీ వైస్‌చైర్మన్‌గా పదవిని చేపట్టిన మురళీధర్ టీఆర్ఎస్‌తో కలిసి పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తూ ద్రోహానికి పాల్పడుతున్నాడని ఆరోపించారు. గ్రామాల్లో పార్టీ కార్యకర్తల మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తున్న మురళీధర్‌పై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని అధిష్టానానికి నివేధికను అందజేస్తామన్నారు. 15 రోజుల్లోగా ఆక్రమించిన భూమిని పార్టీకి బదలాయించడంతో పాటు జడ్పీటీసీ పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ప్రధాన కార్యదర్శి మాలోతు ప్రతాప్‌సింగ్, ఉపాధ్యక్షుడు అడుప నర్సింగరావు, జిల్లా నాయకుడు గద్దె జైపాల్‌రెడ్డి, వల్లాల రామన్న, మేడిపెల్లి రాజుగౌడ్ పాల్గొన్నారు.

మినీ లోకం



సినిమాలు



● పరకాల

జయ డీలక్స్ : జయ జానకీ నాయక

కాకతీయ : లై

నటరాజ్ : నక్షత్రం

● నర్సంపేట

రాంరాజ్: : నేనే రాజు నేనే మంత్రి

జయశ్రీ : ఫిదా

అరవింద : జయ జానకీ నాయక

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 1, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): రుణాలు మంజూరవుతాయి. సన్నిహితుల ఆంతరంగిక విషయాల్లో జోక్యం చేసుకోవాల్సి రావచ్చు. పొదుపు పథకాల గురించి సహోద్యోగులతో చర్చిస్తారు. ఆస్పత్రులు, ఔషధ రంగాల వారికి ప్రోత్సాహకరం.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): స్పెక్యులేషన్లు లాభిస్తాయి. శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు చోటుచేసుకుంటాయి. ప్రేమానుబంధాలు బలపడతాయి. కొత్త పరిచయాలు ఉల్లాసం కలిగిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం.

మిథునరాశి: (మే21-జూన్21): వృత్తి, వ్యాపారాల్లో మార్పులు, చేర్పులకు అనుకూలం. సహోద్యోగుల ఆంతరంగిక విషయాల్లో జోక్యం చేసుకోవాల్సి రావచ్చు. ఉద్యోగ ప్రయత్నాలు కొలిక్కివస్తాయి. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపుతారు.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): పొదుపు పథకాలు, చిట్‌ఫండ్‌లు లాభిస్తాయి. మెయిల్స్, శుభ సందేశాలు అందుకుంటారు. సాంకేతిక విద్యా కోర్సుల్లో ప్రవేశానికి అనుకూలం. ప్రేమానుబంధాలు బలపడతాయి. విద్యార్థులకు శుభప్రదం.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): కుటుంబ సభ్యుల సహకారంతో ఆర్థిక విషయాల్లో లక్ష్యాలు సాధిస్తారు. ఇంటి కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆర్థిక విషయాలను సమీక్షించుకుంటారు. రుణాలు మంజూరవుతాయి.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సోదరీ, సోదరుల వ్యవహారాలు, ప్రయాణాలు, చర్చలకు అనుకూల సమయం. వాహనాలు కొనుగోలు చేస్తారు. స్టేషనరీ, ఏజెన్సీలు, మార్కెటింగ్, బోధన రంగాల వారికి శుభప్రదం. శుభవార్త అందుకుంటారు.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఆర్థిక వ్యవహారాలకు సంబంధించిన కీలక సమాచారం అందుకుంటారు. రాజకీయ, సినీరంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. పెట్టుబడులను సమీక్షించుకుంటారు. పాత బకాయిలు వసూలవుతాయి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): స్నేహానుబంధాలు విస్తరిస్తాయి. యూనియన్‌లు, సహకార సంఘాల కార్యక్రమాల్లో కీలకపాత్ర పోషిస్తారు. వేడుకల్లో పాల్గొంటారు. ఊరేగింపులు, ప్రదర్శనల్లో పాల్గొంటారు. సంకల్పం నెరవేరుతుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో ప్రముఖుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. రాజకీయ, సినీ, బోధన రంగాల వారు గౌరవ పదవులు అందుకుంటారు. పూర్వానుభవంతో లక్ష్యాలు సాధిస్తారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): న్యాయ, రక్షణ, బోధన రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. సంకల్పం నెరవేరుతుంది.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పెద్దల ఆరోగ్యం మెరుగుపడుతుంది. వృత్తి, వ్యాపారాల్లో పురోగతిని సమీక్షించుకుంటారు. ప్రముఖుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. శ్రమకు తగిన ఫలితం అందుకుంటారు.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. న్యాయ, రక్షణ, బోధన రంగాల వారు ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. సమావేశాలకు సన్నాహాలు చేస్తారు. సంకల్పం ఫలిస్తుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

కరాటే పోటీల ప్రారంభం

పరకాల : క్రియేటివ్ కరాటే డూ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి కరాటే పోటీలను ఏసీపీ సుధీంద్ర ఆదివారం ప్రారంభించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో 18జిల్లాల నుంచి 200మంది విద్యార్థులు కరాటే పోటీలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ రాష్ట్రస్థాయి కరాటే పోటీలను పరకాలలో నిర్వహించడం సంతోషకరమన్నారు. విద్యార్థులు ఓటమినైనా, గెలుపునైనా సంతోషంగా స్వీకరించాలని సూచించారు. జడ్పీటీసీ పాడి కల్పనాదేవి, నగరపంచాయతీ చైర్మన్ మార్త రాజభద్రయ్య, బండి సారంగపాణి, మంత్రి కాశయ్య, శ్రీకాంత్‌రెడ్డి, మాడ సంపత్, పాపయ్య, బాబురావు, శేఖర్, రమేష్ పాల్గొన్నారు.

విమోచన దినోత్సవాన్ని నిర్వహించాలి

◆ టీఆర్ఎస్ ప్రభుత్వానికి బీజేపీ నేత విజయచందర్‌రెడ్డి డిమాండ్

పరకాల : సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ పెసర విజయచందర్ రెడ్డి అన్నారు. పట్టణంలో బీజేపీ ముఖ్యకార్యకర్తల సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 1వ తేదీ నుంచి 7వ తేదీ వరకు రాష్ట్రంలో తెలంగాణ విమోచనానికి ప్రాణత్యాగం చేసిన అమరులకు నివాళులు అర్పించడంలో భాగంగా సెప్టెంబర్ 2న ఉదయం 11గంటలకు స్థానిక అమరధామంలో నివాళులు అర్పిస్తామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మణ్ హాజరవుతారని పేర్కొన్నారు. ఇందులో భాగంగా పట్టణంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ సిరంగి సంతోష్‌కుమార్, గుజ్జుల సత్యనారాయణరావు, చందుపట్ల రాజిరెడ్డి, పసుల భిక్షపతి, గోగుల రాజిరెడ్డి, యర్రం రామన్న, సింగరబోయిన రవీందర్‌యాదవ్, దయ్యాల దేవరాజు, పోతరాజు అశోక్, ఎం. బుచ్చిరెడ్డి, పర్నెం మల్లారెడ్డి, వేణువంక రాజమల్లయ్య, మల్లారెడ్డి, గడల రమేష్, మార్త అనిల్, ఊర సంతోష్‌రావు, మోతె మధుసూదనరెడ్డి, మడుగుల సాంబారెడ్డి, నాగరాజు, మూల తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న పెసర విజయచందర్‌రెడ్డి

కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక



కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న వారికి కండువా కప్పుతున్న ఇనగాల వెంకట్రాంరెడ్డి

సంగెం : కాంగ్రెస్ పార్టీ విధానాలను నచ్చి పార్టీలో చేరుతున్న పలు గ్రామాలకు చెందిన యువకులకు పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఇనగాల వెంకట్రాంరెడ్డి పార్టీ కండువాకప్పి ఆహ్వానించారు. హన్మకొండలోని ఆయన స్వగృహంలో ఆదివారం జటోతు వీరన్న, ఎనబోతుల చిరంజీవి, బిట్ల ప్రకాష్, సామల ప్రణీత్‌కుమార్, లింగాల సుమన్, జాటోతు నవీన్, కావటి రాజు, కర్నె అభిలాష్, బెజ్జంకి శ్రీకాంత్‌కు ఆయన పార్టీ కండువా కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు మునుకుంట్ల కోటేశ్వర్, నాయకులు కొమురారెడ్డి, డోలె చిన్ని, ఆత్మకూరు ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు వేణు, నాయకులు భూక్య రాజు, ఎన్ఎస్‌యూఐ పరకాల నియోజకవర్గ అధ్యక్షుడు కర్ణకంటి రఘుతోపాటు పలువురు పాల్గొన్నారు. కాట్రపల్లిలో ఇటీవల మృతి చెందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన పలు కుటుంబాలను ఇనగాల వెంకట్రాంరెడ్డి పరామర్శించారు. అలాగే గాయపు రవీందర్‌రెడ్డి, పూనుగు వెంకటమ్మ కుటుంబాన్ని, మాందాడి లక్ష్మారెడ్డి కుటుంబాలను ఆయన కాంగ్రెస్ నేతలతో కలిసి పరామర్శించారు. ఆయన వెంట కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్‌రావు, నాయకులు ప్రతాప్‌రెడ్డి, ఐలయ్య పాల్గొన్నారు.

దూపకుంటలో..

గీసుగొండ : గ్రేటర్ వరంగల్ 4వ డివిజన్ దూపకుంటలో పలువురు యువకులు కాంగ్రెస్ పార్టీలో ఆదివారం చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారిని పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి వెంకట్రాంరెడ్డి కండువాలను కప్పి ఆహ్వానించారు. పార్టీ మండల అధ్యక్షుడు డోలె చిన్ని, కొండేటి కొమురారెడ్డి, కోటి, ఎన్ఎస్‌యూఐ పరకాల నియోజకవర్గ అధ్యక్షుడు కర్ణకంటి రఘు, మండల యూత్ అధ్యక్షుడు దొడు భరత్ పాల్గొన్నారు.

కోటగండిలో కలెక్టరేట్‌ను ఏర్పాటు చేయాలి

■ జిల్లా కేంద్రం సాధన కమిటీ తీర్మానం

గీసుగొండ : మండలంలోని కోటగండి నుంచి కొమ్మాల వరకు ఎక్కడైనా కలెక్టరేట్‌ను ఏర్పాటు చేసే విధంగా.. చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ జిల్లా సాధన కమిటీ ఏకగ్రీవ తీర్మానం చేసింది. ఆదివారం మండలంలోని కొనాయిమాకుల వద్దఅఖిల పక్ష పార్టీల నాయకుల సమావేశం జరిగింది. కొద్ది రోజులు సజ్జంగా ఉన్న సాధన కమిటీ మళ్లీ జిల్లాకేంద్రం ఏర్పాటు ఈ ప్రాంతంలోనే చేసేవిధంగా అధికారులు, రాజకీయ నాయకులపై ఒత్తిడి పెంచేందుకు కార్యాచరణకు రంగం సిద్ధం చేసింది. జిల్లాకేంద్రం గీసుగొండ మండల పరిధిలో ఏర్పాటు అయ్యే వరకు ఉద్యమాన్ని కొనసాగించాలని సాధన కమిటీ నిర్ణయించింది. అన్ని వర్గాలను, యువకులు, మేధావులను కలుపుకొని ఉద్యమాన్ని తీవ్రతరం చేయనున్నట్లు సాధన కమిటీ కన్వీనర్ చాడా కొమురారెడ్డి తెలిపారు. జిల్లాకేంద్రం ఏర్పాటులో విషయంలో రాజకీయ నాయకులు స్వలాభాలను వీడి మెజారిటీ ప్రజలకు అనువుగా ఉండే స్థలం ఎంపికలో సహకారాన్ని అందించాలన్నారు. నాయకులు మోర్తాల చందర్‌రావు, సంగెం, గీసుగొండ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తీగెల రవీందర్‌గౌడ్, డోలె చిన్ని, టీడీపీ గీసుగొండ మండలశాఖ అధ్యక్షుడు పత్తిపాక రవీందర్, దుగ్గొండి మండల బీజేపీ అధ్యక్షుడు మలహాల్‌రావు, ఆరెపల్లి సర్పంచ్ శ్రీనివాస్, నాయకులు వీరాటి లింగారెడ్డి, గోనె మల్లారెడ్డి, రగుసాల నర్సింగరావు, సాయిరి ప్రభాకర్, సోమిడి శ్రీనివాస్, దామరకొండ కొమురయ్య, యాకయ్య, వజ్ర రాజు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సాధన కమిటీ కన్వీనర్ కొమురారెడ్డి

'దరఖాస్తులు చేసుకోవాలి'

గీసుగొండ : కాకతీయ యూనివర్సిటీ ఆధర్వంలో నిర్వహిస్తున్న దూరవిద్యలో డిగ్రీ చేసేందుకుగాను ఈనెల 30లోగా దరఖాస్తులు చేసుకోవాలని ధర్మారంలోని ఎస్ఎస్ డిగ్రీ కళాశాల స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ శ్రీకాంత్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రవేశ పరీక్ష వచ్చేనెల 10న జరుగుతుందని వివరించారు. ఎటువంటి విద్యార్హత లేకున్న 18ఏళ్లు నిండిన వారు ఈ ప్రవేశపరీక్ష రాసి అర్హత సాధిస్తే డిగ్రీలో ప్రవేశం పొందవచ్చని తెలిపారు.

రేపు టీఆర్ఎస్ సమావేశం

సంగెం : పరకాల నియోజక వర్గ టీఆర్ఎస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం వరంగల్ నగరంలోని ములుగురోడ్‌లో ఉన్న కేఎస్ఆర్ గార్డెన్స్‌లో జరుగుతుందని సంగెం మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నిమ్మగడ్డ వెంకటేశ్వర్‌రావు తెలిపారు. మంగళవారం నిర్వహించే నియోజక వర్గస్థాయి విస్తృతస్థాయి సమావేశంలో నియోజక వర్గ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డితో పాటు జిల్లా, రాష్ట్రస్థాయి నాయకులు పాల్గొనే సమావేశంలో అన్ని మండలాల, గ్రామాల ప్రజాప్రతినిధులు పార్టీకి చెందిన ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొనాలన్నారు.

పేకాట రాయుళ్ల అరెస్ట్



పేకాట ఆడుతున్నవారిని అదుపులోకి తీసుకున్న ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి

పరకాల రూరల్ : నర్సక్కపల్లిలో పేకాడుతున్న నలుగురిని అరెస్టుచేసి వారి వద్ద నుంచి రూ.8500నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. ఎస్సై తెలిపిన కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.. పరకాలకు చెందిన బొచ్చు చిన్నికృష్ణ, రాజిపేటకు చెందిన కొమ్ముల రమేష్, గణపురం చెందిన గోనె తిరుపతిరావు, ముష్క తిరుపతి కలిసి నర్సక్కపల్లి గ్రామశివారులో ఆదివారం పేకాట ఆడుతున్నారు. సమాచారం అందుకున్న ఎస్సై ఘటనా స్థలానికి చేరుకొని పేకాట ఆడుతున్న వారిని అదుపులోకి తీసుకున్నామన్నారు.

ధర్మారంలో గోశాల ఏర్పాటు

గీసుగొండ : గ్రేటర్ వరంగల్ 3వ డివిజన్ ధర్మారంలో ఏర్పాటు చేసిన గోశాలను సంకతాల రమాదేవి, సమ్మయ్య దంపతులు ఆదివారం ప్రారంభించారు. అనంతరం వారు గోపూజను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోదాసి సూరయ్య, ముత్తిలింగం, యాదగిరి, శ్రీనివాస్, ముత్యంరావు, సత్యనారాయణ, శంకరయ్య, మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

మహా అన్నదానం

గీసుగొండ : ధర్మారం యాదవకాలనీలో సుభాష్, సహస్రయూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం మహా అన్నదానాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకుడు గోదాసి చిన్న, యూత్ సభ్యులు పాల్గొని అన్నదానం చేశారు.

అన్నదాన కార్యక్రమం



అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న నిర్వాహకులు

పరకాల : పట్టణంలోని ఆదర్శనగర్‌లో ఏర్పాటు చేసిన గణపతి మండపం వద్ద ఆకిన పల్లి ప్రేమ్‌చందర్ ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్‌పీ జయంత్‌లాల్, గంధం సమ్మయ్య, బానాల మొగిళి, పాడిశెట్టి సురేంద్రచారి, మెండు రాజశేఖర్, చెన్న దామోదర్, బిట్ల లింగమూర్తి, నర్సింహరాములు, మార్త రాజేందర్, కాల సదానందం, దశరథం పాల్గొన్నారు.

రాంచంద్రాపురంలో..

సంగెం : మండలంలోని పలు గ్రామాల్లో గణేష్ విగ్రహాల వద్ద భక్తుల పూజలు కొనసాగుతున్నాయి. విగ్రహ ప్రతిష్ఠ అనంతరం గ్రామంలోని ప్రతీ ఇంటికి చెందిన భక్తులు తరలివచ్చి పూజలు చేస్తున్నారు. ఇందులో భాగంగా ఆదివారం రాంచంద్రాపురం గ్రామంలో గల యువశక్తి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద మహా అన్నదానాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సాంస్కృతి కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులతో పాటు బొంపెల్లి దిలీప్‌రావు, జక్కు మల్లయ్య, కత్తి రమేష్, రుషగాని రమేష్, ఉడుతబోయిన దేవేందర్, కాలె కిషన్‌తో పాటు యువసేన సభ్యులు పాల్గొన్నారు.

అలాగే సంగెం మండల కేంద్రంలోని వినాయక మండపాల వద్ద భక్తులు సెలవు దినం కావడంతో భారీస్థాయిలో పూజలు చేసేందుకు పోటీ పడ్డారు. అనంతరం ఆయా వినాయక మండపాల వద్ద అన్నదానం నిర్వహించారు.

ఆత్మకూరులో..

ఆత్మకూరు : మండలకేంద్రంలో కొలువుదీరిన వినాయక మండపాల్లో భక్తులు పూజలను చేస్తున్నారు. వేదపండితులు ఎంతో భక్తిశ్రద్ధలతో గణపతి పూజలను నిర్వహిస్తున్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాల్లో మూడో రోజు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు మండపాలకు పిల్లాపాలతో తరలివచ్చి పూజలు చేయించుకుంటున్నారు. తమ పిల్లలకు వినాయకుని అనుగ్రహం ఉంటేనే చదువుల్లో రాణిస్తారని పిల్లల తల్లిదండ్రులు వారిచే పూజలు చేయిస్తున్నారు. మండలంలోని అన్నివినాయక మండపాల వద్ద ఎంతో భక్తిశ్రద్ధలతో యువత, మహిళలు,యువతులు పాల్గొని ప్రత్యేకపూజలను చేస్తున్నారు. మండపాల్లో మహ అన్నదానం కార్యక్రమంకు భక్తులతోపాటు గ్రామస్తులు అధికసంఖ్యలో భక్తి భావంతోపాల్గొని ప్రసాదంగా భోజనంను స్వీకరిస్తున్నారు. కాగా, మండలంలోని వినాయక మండపాలలో నిర్వాహకులు సాంస్కృతి కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.

కాకతీయ విశ్వవిద్యాలయం.. ఓరుగల్లు మణిదీపం



- అంచెలంచెలుగా అభివృద్ధి
- రెండు లక్షలకుపైగా విద్యార్థుల పాలిట దిక్సూచి
- వేలాది మందికి ఉపాధిమార్గం
- పరిశోధనల దిశగా విద్యార్థులను ప్రోత్సహిస్తూ ముమ్ముందుకు..

కాకతీయ విశ్వవిద్యాలయం - ముఖ్యాంశాలు

ఆవిర్భావం	:	1976 ఆగస్టు 19
అంతకుముందున్న స్థాయి	:	1967లో ఉస్మానియా యూనివర్సిటీ పీజీ సెంటర్‌గా కేయూ ఉండేది.
1986 వరకు	:	కేయూ పరిధిలో వరంగల్ నగరంలో మూడు కళాశాలలు మాత్రమే ఉండేవి.
1986 నుంచి	:	వరంగల్‌తో పాటు ఖమ్మం, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల్లోని డిగ్రీ, పీజీ, సాంకేతిక, ప్రాచ్యవిద్యా కళాశాలన్నీ కేయూ పరిధిలోకి చేరాయి.
క్యాంపస్ విస్తీర్ణం	:	650 ఎకరాలు
పరిధిలోని కాలేజీలు	:	కేయూ కింద 18 కాన్‌స్టిట్యూంట్ కాలేజీలు, 485 అనుబంధ కళాశాలలు
ఫ్యాకల్టీలు	:	ఆర్ట్స్, కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్, ఎడ్యుకేషన్, ఇంజనీరింగ్, లా, ఫార్మాస్యూటికల్ సైన్సెస్, సైన్స్ అండ్ సోషల్ సైన్సెస్
బోధనా విభాగాలు	:	25
సాప్ డిపార్ట్‌మెంట్లు	:	15
అధ్యయన కేంద్రాలు	:	డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ స్టడీస్ సెంటర్, ఉమెన్ స్టడీస్ సెంటర్, తెలంగాణ స్టడీస్ సెంటర్, కాకతీయ అధ్యయన కేంద్రం.
కోచింగ్ కేంద్రాలు	:	సెల్ట్(సెంటర్ ఫర్ ఇంగ్లిష్ లాంగ్వేజ్ ట్రైనింగ్), నెట్ సెల్ (ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల కోసం రెమెడియల్ కోచింగ్), ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు ఇండియన్ సివిల్ సర్వీసు పరీక్షలు రాసేందుకు శిక్షణా కేంద్రం ఉన్నాయి.
బోధనా సిబ్బంది	:	169 — బోధనేతర సిబ్బంది : 444
విద్యార్థుల సంఖ్య	:	2.25 లక్షలు — విదేశీ విద్యార్థులు: 112(11 దేశాలు)
స్కాలర్స్ సంఖ్య	:	1200

- హన్మకొండ, ఆంధ్రజ్యోతి

ఎల్ఎల్ఎం నుంచి మిమిక్రీ దాకా 'దూరవిద్య'లో..

కేయూ దూరవిద్యా కేంద్రం ఆధ్వర్యంలో ఎన్నెన్నో కోర్సులు అందిస్తోంది. ప్రస్తుతం ఉన్న డిప్లొమా కోర్సుల్లో మిమిక్రీ, కమ్యూనికేషన్ స్కిల్స్ ఇన్ ఇంగ్లిష్, సీఎల్ఐఎస్సీ, కంప్యూటర్ అప్లికేషన్స్, డ్రాయింగ్, వెబ్ డిజైనింగ్, బ్యూటిఫికేషన్, ట్యాలీ, నెట్ ప్రోగ్రామింగ్, డ్రాయింగ్, డీటీపీ, పీజీడీసీఏ, పీజీడీబీఎం, పీజీడీడీఎం ఉన్నాయి. దూరవిద్యా కేంద్రం అందిస్తున్న ఇతర కోర్సుల్లో సంస్కృతం, సోషియాలజీ, హెచ్ఆర్ఎం, రూరల్ డెవలప్‌మెంట్, ఎంఎస్‌డబ్ల్యు, ఎంఏ, ఎమ్మెస్సీ, ఎగ్జిక్యూటివ్ ఎంబీఏ, ఎంసీజే, ఎల్ఎల్ఎం, ఎంబీఏ(రెగ్యులర్), ఎంసీఏ(రెగ్యులర్), ఎంఈడీ, బీసీజే, బీఈడీ, బీఎల్ఐఎస్సీ, ఎంఎస్సీ, సైకాలజీ, బీఏ, బీబీఎం, బీకాం(కంప్యూటర్స్) ఉన్నాయి.

నేడే 'న్యాక్' ఆగమనం



- నేటి నుంచి కేయూలో నాక్ బృందం పర్యటన
- ముస్తాబైన వర్సిటీ క్యాంపస్
- సకల విభాగాలు సర్వ సన్నద్ధం

అదిగదిగో చదువుల కోవెల..
ఓరుగల్లు గడ్డపై ప్రసరించిన
విలువల వెన్నెల..
1976 ఆగస్టు 19న
తెలంగాణ మెరిసెను మిలమిల..
కేయూ ఆవిర్భావంతో
కూసింది చైతన్య కోయిల..
నాలుగు దశాబ్దాల సేవతో
దక్కింది 'న్యాక్' ఏ గ్రేడ్ కళ..
ఇక 'ఏ ప్లస్ గ్రేడ్'
సొంతమైతే వర్సిటీలో
వసతులు తళతళ..

కేయూ క్యాంపస్(కాళోజీ జంక్షన్)

నేటి నుంచి మూడు రోజుల పాటు న్యాక్(నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రెడిటేషన్ కౌన్సిల్) బృందం కేయూలో పర్యటించనుంది. మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని మహాత్మాగాంధీ చిత్రకూట్ గ్రామోదయ విశ్వవిద్యాలయం వైస్‌చాన్స్‌లర్ ఎన్‌సీ గౌతం నేతృత్వంలోని న్యాక్ బృందం కేయూ విద్యాబోధనా ప్రమాణాలు, మౌలిక వసతులపై వివరాలు సేకరించనుంది. కాగా, బృందం సభ్యులు ఆదివారమే వరంగల్‌కు చేరుకున్నారు. సోమవారం ఉదయం 9 గంటల సమయంలో కేయూ వీసీ ఆర్.సాయన్న వర్సిటీ గత ఐదేళ్లలో సాధించిన ప్రగతిపై నివేదికను న్యాక్ బృందానికి అందిస్తారు. అనంతరం నాక్ సభ్యులు బృందాలుగా విడిపోయి కేయూలోని వివిధ విభాగాలను సందర్శిస్తారు. పుర ప్రముఖులు, పేరెంట్స్, పూర్వ విద్యార్థులు, బోధనేతర సిబ్బందిని ముఖాముఖిగా కలుసుకుని అభిప్రాయాలను సేకరిస్తారు. క్రీడా విభాగం, గ్రంథాలయం, అధ్యయన కేంద్రాలు, ఎన్ఎస్ఎస్, ఫారిన్ రిలేషన్స్ విభాగం, యూనివర్సిటీ హెల్త్ సెంటర్లు, హాస్టల్స్‌ను సందర్శిస్తారు.

బృందం సభ్యులు వీరే..

మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని మహాత్మాగాంధీ చిత్రకూట్ గ్రామోదయ విశ్వవిద్యాలయం వైస్ చాన్స్‌లర్ ఎన్‌సీ గౌతం నేతృత్వం వహిస్తున్న న్యాక్ బృందంలో ఉన్న సభ్యులు వీరే..

- **గౌతం సన్యాల్ :** దుర్గాపూర్ ఎన్ఐటీ కంప్యూటర్ సైన్స్, ఇంజనీరింగ్ ప్రొఫెసర్‌గా సేవలందిస్తున్న ఈయన న్యాక్ బృందం కన్వీనర్‌గా వ్యవహరిస్తున్నారు.
- **కన్హయ్య అహూజ:** మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో ఉన్న అహల్య విశ్వవిద్యాలయం సోషల్‌సైన్సెస్ విభాగాధిపతి
- **ఏవీ సింగ్ మద్నావత్ :** జైపాల్ యూనివర్సిటీ ఆఫ్ రాజస్థాన్ ఎడ్యుకేషన్ విభాగాధిపతి
- **సీహెచ్‌పీ పాండే :** ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని డాక్టర్ రాం మనోహర్ లోహియా అవధ్ యూనివర్సిటీ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగం డీన్
- **సంజీవ్ పురి :** చండీగఢ్‌లోని పంజాబ్ యూనివర్సిటీ బయోటెక్నాలజీ విభాగం ప్రొఫెసర్
- **వైకే గుప్తా :** ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మకాలజీ ప్రొఫెసర్

30న సెనేట్ హాల్‌లో కీలక సమావేశం

న్యాక్ బృందం పర్యటన సందర్భంగా సోమవారం సాయంత్రం కేయూ ఆడిటోరియంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఆగస్టు 30న సాయంత్రం కేయూ సెనేట్‌హాల్‌లో జరిగే సమావేశంలో నాక్ బృందం తమ నివేదికను వీసీకి అందిస్తుంది. గతంలో 2009లో న్యాక్ కేయూకు ఏ గ్రేడ్ ఇచ్చింది. ఈనేపథ్యంలో వర్సిటీ ఉద్యోగులంతా ఉదయం 9గంటలకు విధులకు హాజరుకావాలని కేయూ రిజిస్ట్రార్ సూచించారు. ఉద్యోగులు సెలవుపై వెళ్లరాదని, తమ తమ విభాగాలకు అందుబాటులో ఉండాలన్నారు.

ముస్తాబైన క్యాంపస్..

న్యాక్ మూడు రోజుల పర్యటన కోసం క్యాంపస్ ముస్తాబైంది. అన్ని విభాగాలను సుందరంగా తీర్చిదిద్దారు. ప్రధాన రోడ్డుకు ఇరువైపుల రంగు రంగుల జెండాలను ఆవిష్కరించారు. అన్ని విభాగాల హెడ్‌లు తమ ప్రజెంటేషన్ ప్రిపరేషన్‌ను ముమ్మరంగా ప్రిపేరయ్యారు. క్యాంపస్‌లో ఇప్పటికే వర్సిటీ అధికారులు ప్రత్యేక పర్యవేక్షణతో పీటీపీ ప్రజెంటేషన్ సిద్ధం చేశారు. కేయూ రిజిస్ట్రార్ న్యాక్ బృందం పర్యటన షెడ్యూల్‌ను ఆయా అధికారులకు ఇచ్చారు.

కేయూ పీజీ విద్యార్థులకు 'ఆరోగ్యమస్తు'

- రెండేళ్లకు రూ.65కే రూ.3 లక్షల ప్రమాద బీమా
- కేయూ, శాతవాహన వర్సిటీల పరిధిలో వర్తింపు
- విద్యార్థుల సంక్షేమార్థం సరికొత్త పథకం
- మల్టీపర్పస్ కార్డుల జారీకి సన్నాహాలు

కేయూ క్యాంపస్(కాళోజీ జంక్షన్): కాకతీయ యూనివర్సిటీ పీజీ విద్యార్థులకు రూ.65కే రెండేళ్ల పాటు ప్రమాదబీమా కల్పించనున్నారు. వర్సిటీ ఉన్నతాధికారులు, అడ్మిషన్ల అధికారుల ప్రత్యేక చొరవతో ఈ పథకం అమల్లోకి రానుంది. కాకతీయ యూనివర్సిటీతో పాటు, కరీంనగర్‌లోని శాతవహన వర్సిటీ విద్యార్థులకూ పథకాన్ని వర్తింపజేయనున్నారు. విద్యార్థులకు సంబంధించిన పూర్తి సమాచారంతో మల్టీ పర్పస్ ఐడెంటింటీ కార్డులను అందించనున్నారు. న్యూఢిల్లీలోని హెల్త్‌గ్రూప్ అనే బీమా సంస్థ ఆధ్వర్యంలో ఈ సౌకర్యం లభిస్తోంది. దీని ద్వారా కేయూ, శాతవాహన వర్సిటీల్లో దాదాపు 14వేల మందికి లబ్ధి చేకూరనుంది. ప్రమాదంలో చనిపోతే రూ.3 లక్షలు, అంగవైకల్యం పొందితే డాక్టర్ల సిఫార్సుల మేరకు డబ్బులు బాధిత విద్యార్థుల కుటుంబాలకు అందుతాయి. అడ్మిషన్ల సమయంలో అడ్మిషన్ ఫీజుతో కలిపి గ్రూప్ ఇన్సూరెన్స్ కోసం రూ.65 సేకరించి, జమచేస్తారు. కేయూలో చదువుతూ ప్రమాదవశాత్తు పలువురు విద్యార్థుల కుటుంబాలకు అండగా ఉండేందుకు కేయూ వీసీ ప్రొఫెసర్ ఆర్.సాయన్న, అడ్మిషన్ల డైరక్టర్ ప్రొఫెసర్ వి.రవీందర్‌లు ఈ పథకాన్ని రూపొందించారు. త్వరలో ఎంఫిల్, పీహెచ్‌డీ విద్యార్థులకూ ఇన్సూరెన్స్ కల్పించనున్నారు.

న్యాక్ మార్కులు దక్కే అవకాశం

నేటి నుంచి మూడు రోజుల పాటు న్యాక్ బృందం కేయూలో పర్యటించనుంది. స్టూడెంట్ వెల్ఫేర్ స్కీం కింద విద్యార్థులకు అందిస్తున్న ప్రమాద బీమా సౌకర్యం గురించి తెలుసుకోనుంది. ఈ పథకం వర్సిటీకి న్యాక్ నుంచి మార్కులు సంపాదించి పెట్టే అవకాశాలున్నట్లు భావిస్తున్నారు.

విద్యార్థులకు ఆదుకొనే సంకల్పంతోనే..

ఆపదలో ఉన్న విద్యార్థుల కుటుంబాలను ఆదుకోవాలనే సంకల్పంతోనే కేయూ వైస్‌చాన్స్‌లర్ ప్రొఫెసర్ ఆర్.సాయన్న నిర్ణయం మేరకు విద్యార్థులకు గ్రూప్ ఇన్స్యూరెన్స్ కల్పించాం. న్యాక్‌లో దీనికి ప్రత్యేక గుర్తింపు దక్కుతుందని భావిస్తున్నాం.

- ప్రొఫెసర్ వి.రవీందర్, కేయూ అడ్మిషన్ల విభాగం డైరెక్టర్



మహాముత్తారం మండలంలో గుడుంబా తయారీ సామగ్రిని స్వాధీనం చేసుకున్న ఎక్సైజ్ అధికారులు(ఫైల్)

నడిరేయిలో.. నల్లదందా

- అర్ధరాత్రి నల్లబెల్లం ఎగుమతి, దిగుమతులు • పోలీసుల కళ్లుగప్పి రవాణా
- వరంగల్, మంథని కేంద్రంగా వ్యాపారుల కార్యకలాపాలు
- జయశంకర్ జిల్లాకు రోజూ 3 లారీల లోడ్..
- గుడుంబా తయారీదారులకు బెల్లం మాఫియా అండదండలు

ఆంధ్రజ్యోతి, భూపాలపల్లి

అర్ధరాత్రి.. ఈ పదం వినగానే గుర్తుకొచ్చేది చిమ్మ చీకటి.. నిశ్శబ్దం రాజ్యమేలే సమయం.. తమ దందా సరిగ్గా ఆ సమయంలోనే మొదలవుతుంది అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు నల్లబెల్లం వ్యాపారులు. జయశంకర్ జిల్లాలోకి కొబ్బరిబోండాలు, ఇతరత్రా సరుకుల మాటున నల్లబెల్లం లోడ్ లారీలు, డీసీఎంలలో వస్తోంది, పోతోంది.. రాత్రివేళ పోలీసుల పెట్రోలింగ్ వాహనాల తాకిడి తగ్గగానే నల్లబెల్లం ఎగుమతి, దిగుమతి దర్జాగా జరిగిపోతోంది.. ఈవిషయం కొందరు ఎక్సైజ్ అధికారులకు తెలిసినా మూగనోము పట్టినట్లు వ్యవహరిస్తుండటం గమనార్హం.

జయశంకర్ జిల్లాలో బెల్లం దందా మళ్లీ మొదలైంది. గుట్టుచప్పుడు కాకుండా బెల్లం మాఫియా బేరం సాగిస్తోంది. జిల్లాకు వరంగల్ నగరం నుంచి రోజూ మూడు లారీల నల్లబెల్లం దిగుమతి అవుతున్నట్లు తెలుస్తోంది. గుడుంబా అమ్మకాలు, తయారీపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపడంతో వ్యవహారం ఒకింత సద్దుమణిగినట్లే కనిపించింది. తాజాగా రెండు నెలల క్రితమే బెల్లం వ్యాపారులు గుట్టుచప్పుడు కాకుండా నల్లబెల్లం దందాకు తెరతీశారు. బెరుకులేకుండా ఏటూరునాగారం ఏజెన్సీ పరిధిలోని తండాలకు, మైదాన ప్రాంతాల్లోని పలు గ్రామాలకు నల్లబెల్లాన్ని సరఫరా చేస్తూ, జేబులు నింపుకుంటున్నారు.

అలా కొంటున్నారు.. ఇలా అమ్ముతున్నారు..

- వ్యాపారులు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్రలోని వివిధ ప్రాంతాల నుంచి బెల్లాన్ని క్వింటాలుకు రూ.3వేలకు కొంటున్నారు.
- జయశంకర్ జిల్లాలో రూ.6వేల నుంచి రూ.8వేల మధ్య ధరతో విక్రయిస్తున్నారు.
- లారీలు, డీసీఎంలలో కొబ్బరిబోండాలు, ఇతర నిత్యావసరాలతో కలిపి నల్లబెల్లాన్ని తరలిస్తున్నట్లు సమాచారం.
- పోలీసులు రాత్రి 11 గంటల వరకు పెట్రోలింగ్ చేసి స్టేషన్ ముఖం పట్టగానే బెల్లం మాఫియా రోడ్డెక్కి తమ దందా సాగిస్తున్నట్లు తెలుస్తోంది.
- లారీ నల్లబెల్లం విక్రయిస్తే వ్యాపారులకు సుమారు రూ.6 లక్షల నుంచి రూ.8 లక్షల లాభం వస్తోంది.
- ఇతర రాష్ట్రాల నుంచి బెల్లాన్ని వరంగల్ నగరంలోని పలు ప్రాంతాల్లో ఉన్న గోదాములకు తరలించి, నిల్వ చేస్తున్నారు.
- వరంగల్‌లోని గోదాముల నుంచి పరకాల, ఏటూరు నాగారం, ములుగు, పస్రా ప్రాంతాల్లోని తమ ఏజెంట్ల వద్దకు నల్లబెల్లం లోడ్‌ను పంపిస్తున్నారు.
- భూపాలపల్లి, రేగొండ, మొగుళ్లపల్లి, చిట్యాల, టేకుమట్ల, గణపురం మండలాల్లోని పలు గ్రామాలకు చెందిన గుడుంబా తయారీదారులకు నేరుగా వరంగల్ నుంచి నల్లబెల్లం లోడ్‌ను పంపిస్తున్నారు వ్యాపారులు.
- పెద్దపల్లి జిల్లా మంథని నుంచి కూడా కాటారం, మహదేవపూర్, పలిమెల, మల్హర్, మహాముత్తారం మండలాలకు బెల్లం దిగుమతి అవుతున్నట్లు సమాచారం.
- చిట్యాల, గోవిందరావుపేట, మంగపేట, మల్హర్ మండలాల్లో గుడుంబా తయారీ, అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి.



గుడుంబా తయారీ కేంద్రంపై దాడి చేసిన పోలీసులు(ఫైల్)

తనిఖీల ఊసేది?

గుడుంబా తయారీ మానేసిన వారికి, పునరావాసం కింద ప్రభుత్వం రూ.2లక్షల ఆర్థిక సాయం అందిస్తోంది. అయినా చాలామందిలో మార్పు రావడం లేదు. తాము గుడుంబా దందా చేస్తే అంతకంటే ఎక్కువే సంపాదిస్తామన్నట్లుగా వ్యవహరిస్తున్నారు పలువురు. నల్లబెల్లం వ్యాపారులే గుడుంబా తయారీదారులకు అండగా నిలిచి ప్రోత్సహిస్తున్నట్లు తెలుస్తోంది. ఇటీవల కాలంలో పోలీసులు, ఎక్సైజ్ అధికారులు సంయుక్తంగా గుడుంబా తయారీ కేంద్రాలపై దాడులు నిర్వహించిన దాఖలాలు తక్కువే. నల్లబెల్లం నిల్వ కేంద్రాల సమాచారాన్ని సేకరించి, ఆయా రహస్య గోదాములను సీజ్ చేసిన సందర్భాలూ అరుదే. ఇప్పటికైనా ఆ దిశగా అడుగేయాలి.

జైలు నిర్మాణ ప్రతిపాదన
'ఉనికి'లో ఉన్నట్టా లేనట్టా?

- ఉనికిచర్లలో సెంట్రల్ జైలు నిర్మాణం దిశగా పడని అడుగులు
- సాక్షాత్తూ జైళ్లశాఖ డీజీ ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలించినా ఫలితం శూన్యం

ధర్మసాగర్(వరంగల్ అర్బన్ జిల్లా) : ఉనికిచర్లలో సెంట్రల్ జైల్ నిర్మాణం జరుగుతుందా ? లేదా ? అనే సందేహం ప్రజల్లో వ్యక్తమవుతోంది. నగరంలోని సెంట్రల్ జైల్‌ను ఉనికిచర్లకు తరలించేందుకు ప్రభుత్వ ఆదేశాల మేరకు భూములను గుర్తించారు. ఈ క్రమంలో ఉనికిచర్ల 54వ డివిజన్‌లోని సర్వేనంబర్ 325లోని 118 ఎకరాల విస్తీర్ణంలోని స్థలాన్ని జైళ్ల శాఖ డీజీ గతంలో సందర్శించారు. అసైన్డ్ చేసిన భూమి జైలు నిర్మాణానికి అనుకూలంగా ఉందా లేదా అనేది క్షుణ్ణంగా పరిశీలించారు. జైలు నిర్మాణానికి భూమి అనుకూలంగా ఉందంటూ నిర్ధారణ చేశారు. దీంతో ఆగమేఘాలపై రెవెన్యూ అధికారులతో జిల్లా అధికారుల ఆదేశాల మేరకు భూసర్వే నిర్వహించి, నివేదికను ప్రభుత్వానికి అందించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఎక్కడా లేని విధంగా నగరానికి సమీపాన, జైల్ నిర్మాణానికి సరిపోయేంత భూమి ఉనికిచర్లలో ఉందని అధికారులు నివేదికలో ప్రస్తావించారు. ఇది జరిగి ఆరు నెలలు గడిచినా నేటికీ సెంట్రల్ జైల్ నిర్మాణం దిశగా అడుగులు పడలేదు. దీంతో జైలు నిర్మాణ ప్రతిపాదన ఉందా? రద్దవుతుందా? అనే సందేహం ప్రజల్లో వ్యక్తమవుతోంది.

టెక్స్‌టైల్ పార్క్ అన్నారు.. మొహం చాటేశారు..

గతంలో ధర్మసాగర్ మండలం ముప్పారం, దేవునూర్ గ్రామాలలో టెక్స్‌టైల్ పార్క్ నిర్మాణానికి సుమారు రెండు గ్రామాలలో ప్రభుత్వ భూమిని గుర్తించారు. రెవెన్యూ అధికారి, కలెక్టర్ నుంచి రాష్ట్రస్థాయి అధికారుల వరకు ప్రతిపాదిత స్థలాన్ని సందర్శించారు. నెలల తరబడి జిల్లాలో ఉన్న రెవెన్యూ అధికారులతో ప్రత్యేక జీపీఎస్ సర్వే నిర్వహించి ప్రభుత్వానికి నివేదికను అందజేశారు. చివరకు.. టెక్స్‌టైల్ పార్క్‌ను ధర్మసాగర్ మండలం నుంచి గీసుకొండకు తరలించారు. ఇదే తరహాలో ఉనికిచర్లలో నిర్మించతల పెట్టిన సెంట్రల్ జైల్ తరలిపోతుందా? అనే సందేహం అలుముకుంది.



ఉనికిచర్లలో జైలు నిర్మాణానికి ప్రతిపాదించిన స్థలం

సిటిజన్ ఫోరం.. సేవా సైన్యం

- ప్రజా భాగస్వామిక చైతన్య వేదికగా కార్యక్రమాలు
- 2001 నుంచి లాభాపేక్ష లేని సేవలకు శ్రీకారం
- రాష్ట్ర జైళ్ల శాఖ ఐజీ వినయ్‌కుమార్‌సింగ్ నేతృత్వంలో ఏర్పాటు
- నేడు నగరానికి ఐజీ రాక

సంగెం(వరంగల్ రూరల్ జిల్లా)

"ఒకే మాట, ఒకే వేదిక, ఒకే లక్ష్యం" నినాదంతో అడుగులేస్తూ.. సామాజిక రుగ్మతలను తరిమికొడుతూ.. ప్రజలు, అధికారులకు వారి బాధ్యతలను గుర్తుచేస్తూ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తోంది సిటిజన్ ఫోరం. 2001లో ఆవిర్భవించిన నాటి నుంచి నేటిదాకా రాష్ట్రవ్యాప్తంగా ఎన్నెన్నో సేవా కార్యక్రమాలు చేపడుతోంది సంస్థ. జైళ్ల శాఖ ఐజీ వినయ్‌కుమార్‌సింగ్ ఆధ్వర్యంలో ఏర్పాటైన ఈ ఫోరంలో ఉత్సాహవంతులైన ప్రతి ఒక్కరికి అవకాశం కల్పిస్తున్నారు.. వరంగల్ నగరంలో స్థానిక సెంట్రల్ జైలు సూపరింటెండెంట్ సంపత్ నేతృత్వంలో రాజకీయ ప్రమేయం లేని ఎన్జీవోలు, విశ్రాంత ఉద్యోగులు, సామాజిక వేత్తలతో 2017 మేలో 40 మంది సభ్యులతో సిటిజన్ ఫోరం ఏర్పాటైంది. దీనికి నేడు ప్రతి మండలంలో, గ్రామాల్లో కనీసం 10 మందితో కమిటీలు ఉండటం విశేషం. ప్రజల నుంచి, ప్రభుత్వం నుంచి ప్రయోజనాన్ని ఆశించకుండా వీరు సేవా కార్యక్రమాలను చేపడుతున్నారు.

బృహత్తర లక్ష్యాలివీ..

- గ్రామాల్లో బడి ఈడు పిల్లలందరిని బడిలో చేర్పించి, పాఠశాలకు వెళ్లే విధంగా ప్రోత్సహిస్తారు.
- అభాగ్యులను చేరదీసి వారి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తారు.
- మొక్కలు నాటి వాటి పరిరక్షణ బాధ్యతలను సిటిజన్ ఫోరం గ్రామ కమిటీలకు అప్పగిస్తారు.
- వైద్య, విద్య లక్ష్యాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తారు.
- యువతకు ఉపాధి మార్గాలపై అవగాహన కల్పిస్తారు.
- నెలకోసారి గ్రామస్థులకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన సమావేశం నిర్వహిస్తారు.

పర్యటన వివరాలివీ..

సిటిజన్ ఫోరం పనితీరుపై గ్రామ, మండల కమిటీలతో సమావేశం అయ్యేందుకు ఆ సంస్థ వ్యవస్థాపకుడు, జైళ్లశాఖ ఐజీ వినయ్‌కుమార్‌సింగ్ నేడు(సోమవారం) వరంగల్ నగరానికి వస్తున్నట్లు ఫోరం జిల్లా కమిటీ సభ్యులు బాలరాజు, మంజుల, రమాదేవి, మండల పరశురాములు, సుల్తానా,వీరభద్రరావు తెలిపారు. వరంగల్ నుంచి జయశంకర్ జిల్లా భూపాలపల్లిలో జరిగే సిటిజన్ ఫోరం సమావేశంలో ఆయన పాల్గొంటారు. అక్కడే రాత్రి బస చేసి, మంగళవారం ఉదయం వరంగల్ నగరంలోని కాకతీయ మెడికల్ కళాశాలలోని ఎన్ఆర్ఐ భవనంలో జరిగే సిటిజన్ ఫోరం సమావేశంలో ఐజీ పాల్గొంటారు. ఈసందర్భంగా సభ్యులకు పలు సూచనలు, సలహాలిస్తారు. సభ్యుల సలహాలను కూడా స్వీకరిస్తారు.

టంగ్ ట్విస్టర్స్

1. Clean clams crammed in clean cans.
2. There those thousand thinkers were thining how did the other three thieves go through.
3. Singing Sammy sung songs on sinking sand.
4. Picky people pick Peter Pan PeanutButter, 'tis the peanut-butter picky people pick.

సూక్తి

అసత్యంతో సాధించే విజయం కంటే.. సత్యంతో సాధించే పరాజయమే మేలు.

ఔనా!



డాల్ఫిన్లు ప్రతి అరగంటకు ఒకసారి సముద్ర ఉపరితలానికి వచ్చి ఊపిరి పీల్చుకుంటాయి.

అద్దాల మయసభ

అదో అద్దాల దారి. అందులో అడుగుపెట్టామో.. ఎటు వైపు చూసినా ప్రతిబింబాలే కనిపిస్తాయి. ఏ దిక్కుకు వెళ్లాలో అర్థం కాదు. కాలు తీసి కాలు వేద్దామంటే.. అంతా అయోమయం. అద్దాల తళుకులు, మిరుమిట్లుగొలిపే కాంతులు కనులను మాయ చేస్తాయి. మరి అద్దాల దారుల్లో అసలు దారేదో కనుక్కోవడమే దీని ప్రత్యేకత. ఇదో 'దారి కనుక్కోండి' పజిల్ అన్న మాట. సింగపూర్‌లోని 'విజ్ఞాన కేంద్రం'(సైన్స్ సెంటర్)లో ఆకట్టుకుంటున్న ఈ 'మిర్రర్ మేజ్' ఓ ఆధునిక మయసభ అన్నమాట!





'దారి కనుక్కోండి' పజిల్ అంటే చాలామందికి ఎంతో ఇష్టం. చాలా దేశాల్లో రకరకాల 'మేజ్ పజిళ్లు' పర్యాటకులను ఆకట్టుకుంటాయి. మొక్కజొన్న, పొద్దు తిరుగుడు తోటల్లోనూ తికమక పెట్టే దారులు ఏర్పాటు చేస్తుంటారు. అలానే సింగపూర్‌లో 'సైన్స్ సెంటర్' ఏర్పాటు చేసి 40 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఇటీవలే అందులో ఓ 'మిర్రర్ మేజ్'ను ఏర్పాటు చేశారు. పెద్ద పెద్ద అద్దాలు ఫ్రేములతో దీన్ని తీర్చిదిద్దారు. ఇందులోకి అడుగుపెడితే చాలు.. పైనా, కిందా, ఎటు వైపు చూసినా అద్దాల అందాలే. ఒకటికి పది ప్రతిబింబాలు కనిపిస్తుంటే.. అంతా అయోమయంగా తోస్తుంది. ఎటువైపు వెళ్లాలో తెలియదు. దారి ఉంది కదా అని అటు వైపు వెళ్లామో.. అంతే అది 'డెడ్ ఎండ్'ను సూచిస్తుంది. ప్రతి మలుపులో భ్రమింపచేసే ఎన్నో మాయలు. అసలు దారి ఎటు ఉందో తెలుసుకుంటే ఈ పజిల్ పూర్తి చేసినట్టే. ఈ అద్దాల గందరగోళానికి తోడు, మిరుమిట్లు గొలిపే లైట్ల కాంతులు కళ్లను తప్పుదోవ పట్టిస్తాయి. మొత్తంగా 270 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న ఆ అద్దాల మేజ్ సందర్శకులన ఎంతగానో ఆకట్టుకుంటోంది. ఈ మేజ్ సెప్టెంబర్ వరకు పర్యాటకుల కోసం అందుబాటులో ఉంటుంది. మయసభను తలపిస్తున్న ఈ మాయ అద్దాల దారిలో నడుస్తూ, తెగ సంతోష పడుతు ఆ జ్ఞాపకాల్ని తమ సెల్‌ఫోనుల్లో బంధించుకుంటున్నారు. ఎవరైనా ఉచితంగానే మిర్రర్ మేజ్‌ను సందర్శించవచ్చు.

- **ఆసియాలోని అతి పెద్ద 'మిర్రర్ మేజ్'గా ఇది రికార్డు సృష్టించింది.**
- **కాంతి భౌతిక ధర్మంతో పాటు, రంగులు కలిగించే భ్రమను సందర్శకులకు తెలియజేయడమే ఈ మిర్రర్ మేజ్ లక్ష్యమని నిర్వాహకులు అంటున్నారు.**
- **బ్రిటన్‌కు చెందిన ప్రముఖ మేజ్ డిజైనర్ 'అడ్రియన్ ఫిషర్' ఈ మేజ్‌ను రూపొందించాడు.**

నవ్వుల్ నవ్వుల్

లంబూ : ఏరా! మేధావీ కొత్త కారు కొన్నావట? ఏ కంపెనీది?

మిస్టర్ మేధావి : కంపెనీ పేరు గుర్తుకు రావడం లేదు కానీ 'టీ'తో స్టార్ట్ అవుతుంది.

లంబూ : అవునా! నాది పెట్రోల్ పోస్తే గానీ స్టార్ట్ కాదు.

చెప్పగలరా?


వనంలో ఉన్నా కానీ మనంలో లేను
దివిలో ఉన్నా కానీ భువిలో లేను
నత్తిలో ఉన్నా కానీ సుత్తిలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

మీకు తెలుసా?




పడుకున్నప్పటికంటే టీవీ చూస్తుంటేనే ఎక్కువ క్యాలరీలు ఖర్చు అవుతాయి.


బొమ్మ గీయండి



దారి కనుక్కోండి



రంగులు వేయండి



జవాబులు

చెప్పగలరా? : వదన

జంతర్‌మంతర్ :
1. మెలకువ
2. వినియోగం
3. సుప్రభాతం
4. పంచాయతి

జంతర్‌మంతర్

1. మెకువల ▶ ....
2. వియోనిగం ▶ ....
3. భాతంసుప్ర ▶ ....
4. చాపంయతి ▶ ....

చుక్కలు కలపండి



"ఆనందోబ్రహ్మ" హిట్ తరువాత వస్తున్న మరో "హర్రర్ కామెడీ థ్రిల్లర్"

సెప్టెంబర్ 1న బ్రహ్మాండమైన విడుదల



- లక్ష్మీకళ సినీప్రైడ్ మల్టీప్లెక్స్ ఎ/సి - మూసాపేట్
- విజయలక్ష్మి మల్టీప్లెక్స్ ఎ/సి - ఎల్.బి.నగర్
- మీరజ్ శాలిని శివాని ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
- ఫోరం మాల్ మల్టీప్లెక్స్ ఎ/సి - కూకట్‌పల్లి
- సెంట్రల్ మాల్ మల్టీప్లెక్స్ ఎ/సి - పంజాగుట్ట
- ఇన్ ఆర్బిట్‌మాల్ మల్టీప్లెక్స్ ఎ/సి - మాదాపూర్
- బిగ్‌సినిమాస్ మల్టీప్లెక్స్ ఎ/సి - అమీర్‌పేట్
- జి.వి.కె. మాల్ మల్టీప్లెక్స్ ఎ/సి - బంజారాహిల్స్

మరియు మీ అభిమాన థియేటర్లలో CONTACT: 9154578901

సెప్టెంబర్ 2న బ్రహ్మాండమైన విడుదల



PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్	ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్	లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్
PVR సెంట్రల్ మాల్ - పంజాగుట్ట	జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్	రాధిక ఎ/సి - కాప్రా
INOX ఎం.పి మాల్ - కాచిగూడ	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
బిగ్‌సినిమాస్ - అమీర్‌పేట్	సినీటౌన్ ఎ/సి - మియాపూర్
లియోనియో - శామీర్‌పేట్	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
Cinépolis మంజీరా మాల్ - కూకట్‌పల్లి	షా షహెన్‌షా ఎ/సి చింతల్
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి	శ్రీదేవిమాల్ - హన్మకొండ
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్	ఉషాప్రసాద్ - నిజామాబాద్
TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్	ప్రతిమ ఎ/సి - కరీంనగర్
Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి	ఎస్2 సినిమాస్ - వరంగల్
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	మరియు మీ అభిమాన థియేటర్లలో

ప్రేమికుడే సైనికుడయితే జయ జానకి నాయకుడవుతాడు

విజయవంతమైన 3వ వారం



సంధ్య 35 -ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

మల్లిఖార్జున - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 2.15PM

సంగీత - ఆర్.సి.పురం 11.30,2.30,6.30,9.30

కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

PVR - 2.00PM	ASIAN - 10.40, 1.40,7.25PM	11.15,6.15
INOX ఎ/సి - 1.35, 4.25,10.15PM	Cine Planet - 1.20	ASIAN - 10.40, 4.30,10.25PM
ASIAN - 4.40PM	MULTIPLEX - 10.15PM	- 4.30,10.25
ASIAN - 1.40,7.30	GEETHA ASIAN ఎ/సి - 1.40, 4.30,7.40PM	- 12.10, 3.15,6.25,9.40
ASIAN RADHIKA - 7.40PM		

శ్రీరాములు - మూసాపేట 2.30,6.30,9.30

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

భుజంగ - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00

ఇంద్ర - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

శ్రీకృష్ణ - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

విష్ణు - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

లక్ష్మి - శంషాబాద్ 11.30,2.15,6.30,9.15

వెంకటసాయి - కీసర 11.00,2.00,6.00,9.00

వరంగల్
రాధిక ఎ/సి - వరంగల్
S2 సినిమా - వరంగల్
అశోక - హన్మకొండ
ముకుంద్ - మహబూబాబాద్
SVC కృష్ణ K.M - జనగాం
అరవింద్ - నర్సంపేట్
ఊర్వశి - భూపాల్‌పల్లి
జయ డీలక్స్ - పరకాల
అశ్విని కళామందిర్ - తొర్రూర్

ఖమ్మం
శ్రీ తిరుమల - ఖమ్మం
పూర్ణ ఎ/సి - కొత్తగూడెం
గోపాలకృష్ణ - భద్రచలం
శ్రీనివాస ఎ/సి - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
లలిత ఎ/సి - ఇల్లందు
శాంతి ఎ/సి - మధిర
వెంకటదుర్గా - అశ్వరావుపేట

కరీంనగర్
శివ ఎ/సి - కరీంనగర్
ఊర్వశి - గోదావరిఖని
నటరాజ్ - జగిత్యాల
నటరాజ్ - సిరిసిల్లా
అన్నపూర్ణ - హుజూరాబాద్
అన్నపూర్ణ - జమ్మికుంట
శ్రీరాజరాజేశ్వరి - వేములవాడ

నిజామాబాద్
లలిత మహల్ - నిజామాబాద్
దర్శన్ ఎ/సి - కామారెడ్డి
వెంకటేశ్వర - బాన్సువాడ
రాజారమేష్ - ఆర్మూర్
వెంకటేశ్వర - బోధన్

మహబూబ్‌నగర్
తిరుమల - మహబూబ్‌నగర్
పరమేశ్వరా - షాద్‌నగర్
శ్రీరామా ఎ/సి - వనపర్తి
శ్రీనివాస ఎ/సి - గద్వాల్
బాబా - నారాయణ్‌పేట్
రాఘవేంద్ర ఎ/సి - జడ్చర్ల
శ్రీసాయిరామ్ - అచ్చంపేట్
రవి ఎ/సి - నాగర్‌కర్నూల్
భవాని ఎ/సి - కొత్తకోట
నేషనల్ ఎ/సి - కల్వకుర్తి
వెంకటేశ్వర - కొల్లపూర్
శివసాయి ఎ/సి - ఐజా

నల్గొండ
నటరాజ్ ఎ/సి- నల్గొండ
రాఘవ - మిర్యాలగూడ
శకుంతల ఎ/సి - కోదాడ
ఓంకార్ - భువనగిరి
వెంకటేశ్వర - నరికేల్
వెంకటేశ్వర - దేవరకొండ

ఆదిలాబాద్
నటరాజ్ డీలక్స్ - ఆదిలాబాద్
వెంకటేశ్వర - మంచిర్యాల
వెంకటేశ్వర - నిర్మల్
వెంకటేశ్వర - కాగజ్‌నగర్
బాలాజీ ఎ/సి - బెల్లంపల్లి

మెదక్
శ్రీనివాస ఎ/సి - సిద్దిపేట
నటరాజ్ - సంగారెడ్డి
జ్యోతి - సదాశివపేట
అనురాగ్ - జహీరాబాద్
సంతోష్ ఎ/సి - గజ్వేల్
సాయి డీలక్స్ - నర్సాపూర్
సినీమ్యాక్స్ ఎ/సి - మెదక్

రంగారెడ్డి
చంద్ర ఎ/సి - తాండూర్
శారద ఎ/సి - పరిగి
సాయిబాబా - శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ల
సినీమ్యాక్స్ - వికారాబాద్

రాయచూర్
చంద్రహాస్ - గంగావతి

విజయవంతమైన 3వ వారం



శాంతి

70 ఎంఎం ఎ/సి - నారాయణగూడ
11.15,2.15,6.00,9.00

అర్జున్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
11.30,2.30,6.30,9.30

రాజధాని కాంప్లెక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
11.00,2.00,6.00,9.00

CINEPRIDE - మూసాపేట్ 2.40,9.00	Cinépolis కూకట్‌పల్లి - 7.40PM
ASIAN - కూకట్‌పల్లి 1.40,10.25	Cinépolis మల్కాజ్‌గిరి - 4.30PM
ASIAN అత్తాపూర్ 1.15,10.20	Cinépolis అత్తాపూర్ - 4.30PM
ASIAN RADHIKA రాధికా - కాప్రా 1.40PM	TIVOLI - 1.20,7.00,10.15
ASIAN - ఉప్పల్ 10.50,4.40,7.25	Cine Planet కోంపల్లి 1.10,7.25PM
PRASADS మల్టీప్లెక్స్ - 2.40,7.15	దిల్‌సుఖ్‌నగర్ ఎ/సి - 5.00PM
PVR మాదాపూర్ - 10.40PM	ఇసిఐఎల్ రోడ్స్ 2.15,9.15
PVR పంజాగుట్ట - 4.00PM	MULTIPLEX ఎల్.బినగర్ - 4.15PM
PVR కూకట్‌పల్లి - 10.00,7.30PM	ASIAN హన్మకొండ 7.40, 10.40
INOX బంజారాహిల్స్ - 7.05PM	GEETHA ASIAN - నిజామాబాద్ 4.35PM
INOX కాచిగూడ - 2.05PM	- వరంగల్ 12.10,3.35,6.45PM
Cinemas AMEERPET అమీర్‌పేట్ - 1.40PM	ప్రతిమ - కరీంనగర్ 10.40PM

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

శ్రీదేవి - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15

నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00



PRASADS ఎ/సి - 1.15,4.15,10.45
PVR ఎ/సి - 1.35,7.20,10.20
PVR బంజారాహిల్స్ 1.50,7.45,11.00
PVR - పంజాగుట్ట 1.45,4.30,10.20
PVR 10.30,2.20,4.30,7.35,10.45
INOX ఎ/సి - 2.00,4.35,10.15
INOX ఎ/సి - కాచిగూడ 1.55,8.10
Cinemax Ameerpet అమీర్‌పేట్ - 1.40,7.40
Cinemax Shameerpet ఎ/సి - శామీర్‌పేట్ 7.40
Cinépolis కూకట్‌పల్లి 11.30,5.00,10.20
Cinépolis ఎ/సి - 10.35,4.50,11.00
Cinépolis ఎ/సి - 1.30,10.20
Cine Planet కొంపల్లి 10.50,7.00,10.20
దిల్‌సుఖ్‌నగర్ - 2.00,8.00
ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్స్ 11.15,6.15
ASIAN ఉప్పల్ 1.20,4.40,10.20
ASIAN - కూకట్‌పల్లి 4.50,7.50
ASIAN - అత్తాపూర్ 1.30,10.20
ASIAN RADHIKA రాధిక - కాప్రా 4.45,10.30
MULTIPLEX ఎల్.బి.నగర్ - 11.00,4.30
ASIAN శ్రీదేవి - హన్మకొండ
GEETHA ASIAN ఎ/సి - నిజామాబాద్
SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్
ఎస్2 సినీమాస్ ఎ/సి - వరంగల్

దేవి 70 ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.15,5.45,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

SVC మహాలక్ష్మీ కాంప్లెక్స్ - కొత్తపేట్ 6.00,9.00
శివపార్వతి - కూకట్‌పల్లి 11.15,2.15,6.15,9.15
వెంకటాద్రి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
లక్ష్మీకళా ఎ/సి - మూసాపేట్ 11.15,6.15,9.15
గంగ - గడ్డిఅన్నారం 2.15,9.15 | షెహన్ షా - హెచ్‌ఎంటి చింతల్ 9.30
టివోలి మల్టీప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్ 1.45,7.45,10.15
సినీటౌన్ మల్టీప్లెక్స్ ఎ/సి - మియాపూర్ 9.30PM
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15
మంజు 70 ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
SVR శివశక్తి 70 ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00
సెలక్ట్ ఎ/సి - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00
స్వప్న 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 2.15,9.00
వెంకటేశ్వర 70 ఎ/సి - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా ఎ/సి - నాగారం 11.00,2.00,6.00,9.00

జెమిని కాంప్లెక్స్- వరంగల్	కృష్ణప్రియ ఎ/సి - కోదాడ	రంగా 70 ఎ/సి - వనపర్తి	మురళీ డీలక్స్ - జమ్మికుంట
సుందర్ మ్యాక్స్ - ఖమ్మం	సీతారామా - మణుగూరు	భవాని 70 ఎ/సి - పరిగి	దేవి 70 ఎ/సి - జడ్చర్ల
సాయికృష్ణ - కరీంనగర్	విశ్వరూప ఎ/సి - కొత్తగూడెం	కేజేఆర్ ఎ/సి భువనగిరి	మహేశ్వరి - నారాయణ్‌పేట్
శ్రీనివాస - మహబూబ్‌నగర్	అలంకార్ - సూర్యాపేట	విమల్ ఎ/సి - సిరిసిల్ల	కళాంజలి ఎ/సి - ఇల్లందు
శ్రీదేవి ఎ/సి - నిజామాబాద్	వెంకటేశ్వర - నల్గొండ		



అంజలి - సికింద్రాబాద్

PVR - కూకట్‌పల్లి | Cinépolis - కూకట్‌పల్లి
Cinemax Ameerpet - అమీర్‌పేట్ | Cine Planet - కొంపల్లి
అలంకార్ 70 ఎంఎం ఎ/సి - సూర్యాపేట
లక్ష్మి 70 ఎంఎం ఎ/సి - శంకరంపేట్
తిరుమల 70 ఎంఎం ఎ/సి - గజ్వేల్
శ్రీనివాస 70 ఎంఎం ఎ/సి - ఆమన్‌గల్
విశ్వరూప 70 ఎంఎం ఎ/సి - కొత్తగూడెం
ASIAN శ్రీదేవి మల్టీప్లెక్స్ ఎ/సి - హన్మకొండ
GEETHA ASIAN గీతా మల్టీప్లెక్స్ ఎ/సి - నిజామాబాద్
వెంకటేశ్వర 70 ఎంఎం ఎ/సి - మర్రిపెడ
వెంకటేశ్వర 70 ఎంఎం ఎ/సి - తిరుమలగిరి

SUPER HIT... నేడే చూడండి



సంధ్య 70 ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

PRASADS ఎ/సి - 1.00,4.00 తమిళ్: 1.45,7.45
PVR మాదాపూర్ 10.30,1.20,7.10,10.50
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్ 10.30,7.35
PVR ఎ/సి - పంజాగుట్ట 10.25,7.00,10.50
PVR 10.20,4.40,7.50,11.00 తమిళ్: 2.20PM
INOX బంజారాహిల్స్ 11.15,4.35,7.20,10.20
INOX కాచిగూడ - 12.35,5.10,10.00PM
ఎ/సి - అమీర్‌పేట్ 10.10,4.20,10.40
ఎ/సి - శామీర్‌పేట్ 10.50,1.30,7.55
Cinépolis 11.00AM, 11.00PM, తమిళ్: 4.35PM
Cinépolis 11.00AM, 10.10PM, తమిళ్: 1.30,7.05PM
Cinépolis 11.10, 8.00 తమిళ్: 4.50,10.30
TIVOLI ఎ/సి - సికింద్రాబాద్ 11.00,4.45
సినీప్లానెట్ - కొంపల్లి 10.40,4.20PM
దిల్‌సుఖ్‌నగర్ 10.30,4.35,10.30
ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 9.15PM
ASIAN ఎ/సి - ఉప్పల్ 10.40,4.35,10.40
లక్ష్మీకళా - మూసాపేట్ 11.15,6.15
ASIAN - కూకట్‌పల్లి 10.40AM, 10.30PM
ASIAN ఎ/సి - అత్తాపూర్ 10.40AM, 4.40PM
ASIAN రాధికా ఎ/సి - కాప్రా 10.40,4.40
ASIAN గంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15AM
సినీటౌన్ - మియాపూర్ 11.30,6.30
ASIAN షెహన్ షా - చింతల్ 11.30,2.45
ASIAN - హన్మకొండ 10.30,4.40,7.05
GEETHA ASIAN - నిజామాబాద్ 10.40, 4.40PM
SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్
ఎస్2 సినీమాస్ - వరంగల్ 12.45,3.30,9.30

MULTIPLEX విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 11.00,7.30
SVC మహాలక్ష్మీ 70 ఎ/సి - కొత్తపేట 11.15,2.15
సప్న 70 ఎంఎం ఎ/సి - అబిడ్స్ 11.15,2.15,6.00,9.00
గెలాక్సీ 70 ఎ/సి - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00
శ్రీనివాస 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
నర్తకి 70 ఎంఎం ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
ఆరాధన 70 ఎ/సి - తార్నాక 11.00,2.00,6.00,9.00
స్వప్న 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 11.15,6.00
కళ్యాణి 70 ఎ/సి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00
శ్రీకృష్ణ ఎ/సి - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
శారదా 70 ఎంఎం ఎ/సి - కాప్రా 11.00,2.00
మెట్రో 70 ఎంఎం ఎ/సి - బహదూర్‌పుర 11.00,2.00

కిషోర్ ఎ/సి - సూర్యాపేట్	రఘు పిక్చర్ ప్యాలెస్ - చర్ల	పద్మనాభ - రాయచూర్
కిన్నెరసాని - ఖమ్మం	వెంకటేశ్వర - తొర్రూర్	శివే 70 ఎ/సి - గంగావతి
సాయికృష్ణ ఎ/సి - కోదాడ	సినీమ్యాక్స్ - జహీరాబాద్	కూడలిసంఘమేశ్వర - సింధనూర్
శాంతి ఎ/సి - కామారెడ్డి	శ్రీనివాస ఎ/సి - తాండూర్	అపర్ణ 70 ఎ/సి - మాన్వి
రాఘవేంద్ర ఎ/సి - జడ్చర్ల	అశోకా - నిజామాబాద్	శ్రీలక్ష్మి 70 ఎ/సి - డోర్నకల్
శాంతి ఎ/సి - మర్రిపెడ	రామకృష్ణ - నాగర్‌కర్నూల్	సువర్ణ - నారాయణ్‌ఖేడ్
సాయికృష్ణ ఎ/సి - పరిగి	రాజశ్రీ ఎ/సి - రాయకల్	లక్ష్మి - మహబూబాబాద్
వెంకటేశ్వర - తిరుమలగిరి		



లక్ష్మణ్ ఎ/సి - వరంగల్	జయశ్రీ - నర్సంపేట్	వెంకటేశ్వర- జోగిపేట్
నర్తకి ఎ/సి - ఖమ్మం	సుజన ఎ/సి - చిట్యాల	సాయిరాం - రామయంపేట్
కళాంజలి - ఇల్లందు	శ్రీనివాస - పెద్దపల్లి	శ్రీనివాస - హుజూర్‌నగర్
మమత - కరీంనగర్	అంజిరెడ్డి - చౌటుప్పల్	వెంకట్రామ - నేరేడుచర్ల
బాలాజీ - మహబూబ్‌నగర్	లక్ష్మి ఎ/సి - మెట్‌పల్లి	శ్రీనివాస - కడ్తాల్
వెంకటేశ్వర - కోదాడ	లక్ష్మి ఎ/సి - కోరుట్ల	కమల ఎ/సి - భైంసా
SVC దేవి - జనగాం	అచ్చిరెడ్డి - హాలియా	బాలాజీ ఎ/సి - చేర్యాల



సుదర్శన్ 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.15,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System


PRASADS 11.30,5.00,8.15	TIVOLI 11.00,10.00PM	ASIAN - అత్తాపూర్ 1.30PM
PVR - మాదాపూర్ 1.00,7.25	Cine Planet - కొంపల్లి 1.50,7.40PM	ASIAN - కాప్రా 1.40,7.30
PVR - బంజారాహిల్స్ 4.00PM	మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్ 4.40PM	ASIAN - దిల్‌సుఖ్‌నగర్ 2.00,6.00
PVR - పంజాగుట్ట 11.00AM, 7.15PM	ASIAN - ఉప్పల్ 1.45,7.45	MULTIPLEX - ఎల్‌బినగర్ 2.00,7.30
PVR - కూకట్‌పల్లి 11.00,7.45,10.30	ఇసిఐఎల్ - 2.15,9.15	Cinetown - మియాపూర్ 2.30PM
ఎ/సి - అమీర్‌పేట్ 7.30PM	INOX - బంజారహిల్స్ 2.25,7.25	ASIAN - హన్మకొండ - 4.50PM
Cinépolis ఎ/సి - కూకట్‌పల్లి 4.50PM	INOX ఎంపి - కాచిగూడ 4.20PM	GEETHA ASIAN నిజామాబాద్ - 4.40PM
Cinépolis - మల్కాజ్‌గిరి 4.40PM	ASIAN - కూకట్‌పల్లి 7.30PM	ఎస్2 సినిమాస్ - 2.05,7.35
Cinépolis - అత్తాపూర్ 7.35PM		

లక్ష్మీకళా సినీప్రైడ్ - మూసాపేట్ 11.30,2.30,6.15	జ్యోతి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45	శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15	సుష్మ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00	మహేశ్వరి- మహేశ్వరం 11.00,2.00,6.00,9.00

SVC ప్రతిమ 70 ఎ/సి - కరీంనగర్ | SVC రామకృష్ణ - షాద్‌నగర్

వరంగల్	కరీంనగర్	మహబూబ్‌నగర్	
రామ్ ఎ/సి - వరంగల్	తిరందాజ్ - కరీంనగర్	తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్	రంగ ఎ/సి - కోదాడ
అమృత - హన్మకొండ	న్యూఅశోక - గోదావరిఖని	శ్రీనివాస ఎ/సి - వనపర్తి	**ఆదిలాబాద్**
జయశ్రీ ఎ/సి - నర్సంపేట్	బాలాజీ ఎ/సి - జగిత్యాల	వెంకటేశ్వర - గద్వాల్	మహేశ్వరి - ఆదిలాబాద్
ఖమ్మం	**నిజామాబాద్**	బాబా - నారాయణ్‌పేట్	శ్రీనివాస - మంచిర్యాల
వినోద ఎ/సి - ఖమ్మం	విజయ ఎ/సి - నిజామాబాద్	శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల	నారాయణ ఎ/సి - నిర్మల్
దుర్గా ఎ/సి - కొత్తగూడెం	ప్రియా ఎ/సి - కామారెడ్డి	పరమేశ్వరి - కొత్తకోట	**మెదక్**
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం	మహేశ్వరి - బాన్సువాడ	**నల్గొండ**	సీతారామ ఎ/సి- సిద్దిపేట
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి	వెంకటేశ్వర - ఆర్మూర్	తిరుమల ఎ/సి- నల్గొండ	రుక్మిణి ఎ/సి - సంగారెడ్డి
సీతారామా - మణుగూరు	వెంకటేశ్వర - బోధన్	శ్రీనివాస - మిర్యాలగూడ	మోహన్ -జహీరాబాద్
		తిరుమల - సూర్యాపేట్	**రంగారెడ్డి**
		వసుంధర - భువనగిరి	లక్ష్మి ఎ/సి - తాండూర్
			భవాని ఎ/సి - పరిగి

RAGHUVARAN IS BACK
నేడే చూడండి




సప్తగిరి 70 ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

రాఘవేంద్ర 35 ఎ/సి - మల్కాజ్‌గిరి 11.15,2.15
కుమార్ - కాచిగూడ 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.15,2.15,6.15,9.00
సంతోష్ - అబిడ్స్ 11.30,2.30,6.15,9.15
అంబ - మెహిదీపట్నం 11.30,2.30,6.30,9.30
విజేత - బోరబండ 11.00,2.00,6.00,9.00
SVC **మహాలక్ష్మి** - కొత్తపేట్ 11.00,2.00,6.00,9.00
శారద 70 ఎంఎం ఎ/సి - కాప్రా 6.00,9.00
SV సినీస్క్వేర్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
సెన్సేషన్ సన్‌షైన్ ఎ/సి - ఖైరతాబాద్ 6.00PM
సెన్సేషన్ ఇస్నోమ్నియ ఎ/సి - ఖైరతాబాద్ 2.15 PM
నర్తకి 70 ఎ/సి - అల్వాల్ 11.15,2.15,6.15,9.15
ఆరాధన 70 ఎంఎం ఎ/సి - తార్నాక 6.00,9.00

CINEPRIDE మూసాపేట్ 11.00,2.30,9.30	ఎ/సి - శామీర్‌పేట్ 11.00,7.20
ASIAN ఉప్పల్ 10.30,7.30,10.30	Cinépolis ఎ/సి - కూకట్‌పల్లి 12.00,5.00
ASIAN కూకట్‌పల్లి 10.00,7.40PM	Cinépolis - మల్కాజ్‌గిరి 11.00,5.05PM
ASIAN ఎ/సి - అత్తాపూర్ 10.30,7.40	Cinépolis అత్తాపూర్ 11.00,5.05PM
ASIAN RADHIKA రాధిక ఎ/సి - కాప్రా 7.35PM	TIVOLI ఎ/సి - సికింద్రాబాద్ 2.00PM
ASIAN ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 6.00PM	Cine Planet కొంపల్లి 10.30,7.30,10.40
ASIAN ఎ/సి - చింతల్ 2.30 PM	ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.30,7.35 PM
PRASADS ఎన్.టి.ఆర్ గార్డెన్ 12.30,8.15	Swapna కాటేదాన్11.00,2.00,6.00,9.00
PVR ఎ/సి - మాదాపూర్ 11.00,7.45	ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 2.15 PM
PVR ఎ/సి - బంజారాహిల్స్ 1.00,11.00	Cinetown ఎ/సి - మియాపూర్ 2.30,6.00
PVR ఎ/సి - పంజాగుట్ట 12.00,7.45PM	MULTIPLEX ఎ/సి - ఎల్.బి.నగర్ 1.30,10.30
PVR కూకట్‌పల్లి 10.45,3.50,10.40	ASIAN హన్మకొండ 10.25,7.40PM
INOX బంజారాహిల్స్ 11.00,7.40PM	GEETHA ASIAN నిజామాబాద్ 1030,7.35,10.40
INOX ఎ/సి - కాచిగూడ 11.20,7.15PM	SVC ప్రతీమ ఎ/సి - కరీంనగర్
AMEERPET ఎ/సి - అమీర్‌పేట్11.00,7.30	ఎస్2 సినిమాస్ - వరంగల్

తిరుమల - కరీంనగర్	సాగర్ డీలక్స్ - మెదక్	సాయిరాం - పోచంపల్లి
ప్రతిమ - కరీంనగర్	సంతోష్ - రామాయంపేట	వెంకటలక్ష్మీ ఎ/సి - చర్ల
దుర్గ ఎ/సి - జగిత్యాల	అశోక ఎ/సి - కల్వకుర్తి	వెంకటేశ్వర - తిరుమలగిరి
శ్రీనివాస - గోదావరిఖని	అలంకార్ - సూర్యాపేట్	వెంకటేశ్వర - మర్రిపెడ
ఆదిత్య ఎ/సి - ఖమ్మం	వెంకట్రామ - వరంగల్	GLOBAL CINEMAS
పరమేశ్వరి - కొత్తగూడెం	సాంబవి ఎ/సి - కాజీపేట్	
వేణుగోపాల్ - పాల్వంచ	సంతోష్ - రామాయంపేట్	

సెప్టెంబర్ 1న
బ్రహ్మాండమైన విడుదల




PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్	మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్	CINEPRIDE లక్ష్మీకళ - మూసాపేట్
PVR సెంట్రల్ మాల్ ఎ/సి - పంజాగుట్ట	ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
PVR ఫోరం మాల్ ఎ/సి - కూకట్‌పల్లి	ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
Cinépolis మంజీరా మాల్ ఎ/సి - కూకట్‌పల్లి	ASIAN RADHIKA రాధిక ఎ/సి - కాప్రా
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి	ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్	Cinetown సినీటౌన్ - మియాపూర్
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్	MULTIPLEX విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
INOX ఎం.పి మాల్ ఎ/సి - కాచిగూడ	ASIAN షా షహెన్‌షా - చింతల్
AMEERPET బిగ్‌సినిమాస్ ఎ/సి - అమీర్‌పేట్	ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
SHAMEERPET లియోనియో ఎ/సి - శామీర్‌పేట్	GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్	INDRA CINEMAS స్వప్నమాల్ ఎ/సి - బీదర్
Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి	

మరియు మీ అభిమాన థియేటర్లలో **INDRA FILMS RELEASE**

కన్నడ కంఠీరవ డా॥ రాజ్‌కుమార్ మేనల్లుడు నటించిన భారీ చిత్రం

సెప్టెంబర్ 1న బ్రహ్మాండమైన విడుదల



అంజలి 70 ఎంఎం ఎ/సి - సికింద్రాబాద్

PRASADS - ఎన్.టి.ఆర్ గార్డెన్	Cinépolis CCPL - మల్కాజ్‌గిరి	ASIAN RADHIKA రాధిక ఎ/సి - కాప్రా
PVR ఎ/సి - మాదాపూర్	Cinépolis ఎ/సి - అత్తాపూర్	ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
PVR ఎ/సి - బంజారాహిల్స్	TIVOLI - సికింద్రాబాద్	Cinetown సినీటౌన్ - మియాపూర్
PVR ఎ/సి - పంజాగుట్ట	Cine Planet ఎ/సి - కొంపల్లి	MULTIPLEX విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
PVR ఎ/సి - కూకట్‌పల్లి	మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్	ASIAN షా షహెన్‌షా - చింతల్
INOX - బంజారాహిల్స్	ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్	ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
INOX ఎ/సి - కాచిగూడ	ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్	GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
AMEERPET ఎ/సి - అమీర్‌పేట్	CINEPRIDE లక్ష్మీకళ - మూసాపేట్	SVC ప్రతీమ - కరీంనగర్
SHAMEERPET ఎ/సి - శామీర్‌పేట్	ASIAN జిపిఆర్ - కూకట్‌పల్లి	ఎస్2 ఎ/సి - వరంగల్
Cinépolis ఎ/సి - కూకట్‌పల్లి	ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్	

మరియు మీ అభిమాన థియేటర్లలో శ్రీ రాజేశ్వరి ఫిలిమ్స్ - 9030161717, 9912233279

జై వినాయక.. జైజై వినాయక


పరకాలలో అంబేద్కర్ సమీపంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణంలో


నర్సంపేటలోని వెంకటేశ్వరాలయం వద్ద ప్రతిష్ఠించిన గణపతి దృశ్యం


పరకాలలో కన్యకాపరమేశ్వరి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు


వర్ధన్నపేటలో కొలువు తీరిన బొజ్జ గణపయ్య

నిమజ్జనాన్ని శాంతియుతంగా నిర్వహించాలి

వరంగల్ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు


వినాయక నిమజ్జన స్థలాన్ని పరిశీలిస్తున్న సీపీ సుధీర్‌బాబు

పరకాల: వినాయక నిమజ్జనాన్ని శాంతియుతంగా నిర్వహించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు అన్నారు. ఆదివారం పరకాల పట్టణ శివారులోని చలివాగు సమీపంలో వినాయకుల నిమజ్జన ప్రదేశాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా సుధీర్‌బాబు విలేకరులతో మాట్లాడుతూ వినాయక విగ్రహాలను వన్‌వే ద్వారా నిమజ్జనం చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని దానికి భక్తులు సహకరించాలన్నారు. వచ్చే ఏడాదికి ప్రధాన రోడ్డు మార్గానికి ఎలాంటి సంబంధం లేకుండా పట్టణం నుంచి చలివాగుకు వచ్చే సీఎస్ఐ రోడ్డు మార్గాన్ని బీటీ రోడ్డుగా మార్చేందుకు సంబంధిత అధికారులతో మాట్లాడి పూర్తి చేస్తామన్నారు. దీంతో నేషనల్ హైవేకు నిమజ్జన విగ్రహాలకు సంబంధం లేకుండా ఉంటుందన్నారు. మట్టి రోడ్డు మార్గంలో వాహనాలను తీసుకవెళ్లుటకు ముందస్తుగా ట్రయల్‌లో భాగంగా భారీ వాహనాలను తీసుకవెళ్తామన్నారు.

ఆయనతో పాటు డీసీపీ ఇస్మాయిల్, ఏసీపీ సుధీంద్ర, సీఐ జాన్ నర్సింహులు, నగరపంచాయతీ చైర్మన్ మార్త రాజభద్రయ్య, వినాయక ఉత్సవ సమితీ కన్వీనర్ డాక్టర్ నాగబండి విద్యాసాగర్, ఆర్‌పి. జయంత్‌లాల్, బండి సారంగపాణి, కోడూరు మల్లేశం, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, అడగాని జనార్ధన్‌రావు కాచం గురుప్రసాద్. నాగుర్ల రాజేశ్వర్‌రావు, దుప్పటి సాంబశివుడు, తోట రవి, తదితరులు పాల్గొన్నారు.

తండాలను గ్రామ పంచాయతీలుగా మారుస్తాం

రాష్ట్ర సివిల్ సప్లయీస్ కార్పొరేషన్ చైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి

చెన్నారావుపేట: ఐదు వందల జనాభా ఉన్న ప్రతీ గిరిజన తండాను ప్రభుత్వం త్వరలో గ్రామ పంచాయతీగా మార్చబోతుందని సివిల్ సప్లయీస్ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఎల్లయ్యగూడెం గ్రామ పంచాయతీలో ఆదివారం మిషన్ భగీరథ పథకం ద్వారా నిర్మాణం చేసే ఓవర్‌హెడ్ ట్యాంక్ పనులను పెద్ది ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తండాలను జీపీలుగా మార్చడంతో పాటు గిరిజనులకు 9 శాతం రిజర్వేషన్లు చేస్తారన్నారు. ఈ సందర్భంగా పలువురు వివిధ పార్టీలకు చెందిన వారు టీఆర్ఎస్‌లో పెద్ది సమక్షంలో చేరారు. కార్యక్రమంలో సర్పంచ్ బోడ విజయబద్దునాయక్, బుర్రి తిరుపతి, కొంరయ్య, తూటి శ్రీనివాస్, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.


ఎల్లయ్యగూడెంలో మిషన్ భగీరథ ట్యాంక్‌ను ప్రారంభిస్తున్న పెద్ది



